
వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
VOICE OF PRAJALU
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 10
మంగళవారం, మార్చి 3, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## పాక్ వైమానిక స్థావరంపై అఫ్ఘాన్ దాడి



ఇస్లామాబాద్, మార్చి 2 : పాకిస్థాన్‌లోని కీలక సైనిక స్థావరాలను అఫ్ఘానిస్థాన్ టార్గెట్ చేసింది. రావల్పిండిలోని 'నూర్ ఖాన్' ఎయిర్‌బేస్‌పై వైమానిక దాడుల చేశామని ఆఫ్ఘనిస్థాన్ రక్షణ శాఖ సోమవారం ప్రకటించింది. ఇరు దేశాలను విడదీస్తున్న డ్యూరాండ్ రేఖను తమ సైనికులు దాటుకొని పాకిస్థాన్ భూభాగంలోకి అడుగుపెట్టారని తాలిబన్ మంత్రి ఒకరు చెప్పారు. క్వెట్టా, ఖైబర్ పఖ్తూంఖ్వాలోని వివిధ ప్రాంతాల్లో మిలిటరీ బేస్‌లపై దాడులు చేసినట్టు ప్రకటించారు. ఇరు దేశాల పరస్పర దాడులు, సరిహద్దుల్లో కాల్పులు నాలుగో రోజుకు చేరుకున్నాయి. తమ సైనిక ఆపరేషన్‌లో 400 మంది అఫ్ఘాన్ ఫైటర్లను మట్టుబెట్టినట్టు పాకిస్థాన్ ప్రకటించుకుంది. కాబూల్ సహా అఫ్ఘాన్‌లోని వివిధ ప్రావిన్స్‌లపై దాడులు చేసినట్టు పాక్ అధికార వర్గాలు తెలిపాయి.



# ప్రజల కోణంలో పనిచేయండి

**డీసీసీ అధ్యక్షులే భవిష్యత్ నాయకులు : రాహుల్**

- పదవులు లక్ష్యం కాదుడ బాధ్యతే ముఖ్యమని దిశానిర్దేశం
- బీజేపీ అధికార దాహంపై ఘాటు విమర్శలు..
- ఉన్నోడి వైపు బీజేపీడ లేనోడి వైపు కాంగ్రెస్
- సమన్వయంతో సాగుతున్న సీఎం, పీసీసీ చీఫ్‌కు ప్రశంసలు
- ట్రేడ్ డీల్ అంశంపై కేంద్రంపై ఆరోపణలు



హైదరాబాద్: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులే రాబోయే రోజుల్లో మంచి నాయకులుగా ఎదుగుతారని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. మీలోనే భవిష్యత్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు ఉన్నారని పేర్కొన్నారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని, ఎవరికీ గులామిగిరి చేయవద్దని స్పష్టం చేశారు. పార్టీకి కళ్లు చెవులూ మీరేనని అన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల శిక్షణ శిబిరం (మిగతా 2వ పేజీలో)


# ఇరాన్ ప్రతీకార దాడులు ముమ్మరం

**లెబనాన్‌పై దాడిలో హిజ్బుల్ చీఫ్ మృతి**



- సౌదీ వార్త 'అల్ హదత్' ధృవీకరణ
- సౌదీలో అతిపెద్ద చమురుశుద్ధి కేంద్రంపై దాడి
- ఇజ్రాయిల్ దాడుల్లో 550 మంది మృతి
- ఇరాన్ అధికారిక మీడియా వెల్లడి
- పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు
- శంషాబాద్ నుంచి పలు విమానాల రద్దు

**లెబనాన్ :** పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ జ్వాలలు ఎగసిపడుతున్నాయి. లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ జరిపిన భీకరవైమానిక దాడుల్లో లెబనాన్ పార్లమెంట్‌లోని హెజ్‌బొల్లా బ్లాక్ అధిపతి మహ్మద్ రాడ్ మరణించారు. ఆయన మృతి చెందినట్లు సౌదీ అరేబియాకు (మిగతా 2వ పేజీలో)



## నేడు చంద్రగ్రహణంతో యాదాద్రి ఆలయం మూసివేత

తిరుమలతో పాటు టిటిడి ఆలయాల మూత

మిగతా 2లో



## క్రీడాకారులకు ఆర్థిక సాయం

- ఇతర ప్రోత్సాహకాల అందచేత
- క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉన్నాం
- ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వం అండ
- మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష



## పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

- ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష
- 6.4 లక్షల ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం: మహేశ్వర్‌రెడ్డి
- డీఏలు, గ్రాట్యూటీ, పీఎఫ్ బకాయిలు ఇంకా పెండింగ్‌లోనే
- అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్‌పై డీకే అరుణ ధ్వజమెత్తు
- ఉద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం: ఈటెల, రఘునందన్‌రావు



## ఇగోలు పక్కన పెట్టి పనిచేయండి

- ఒక్కొక్కరు మరో పదిమంది లీడర్లను తయారు చేయాలి
- మార్ష్ ఆర్ట్స్ రూపంలో క్లాస్ చెప్పిన రాహుల్ గాంధీ
- రాహుల్‌ను ప్రత్యేకంగా కలిసిని సీతక్క

వికారాబాద్: ఇగోల కంటే పార్టీ ముఖ్యమని స్పష్టం రాహుల్ గాంధీ (మిగతా 2వ పేజీలో)

## ప్రజాభిప్రాయం మేరకు నడుచుకోవాలి

- ప్రభుత్వ సేవల్లో లోపం రాకుండా చూడాలి
- బాణాసంచా ప్రమాదంపై శివకాశికి వెళ్లి స్టడీ
- అధికారులకు సిఎం చంద్రబాబు సూచన



**అమరావతి** : ప్రభుత్వ సేవలపై ప్రజలు సంపూర్ణంగా సంతృప్తి చెందాల్సిందేనని, (మిగతా 2వ పేజీలో)

## పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో పడగొడతాం



**కాంగ్రెస్ సర్కార్‌కు బండి సంజయ్ వార్నింగ్**

- గాంధీ విగ్రహం పేరుతో పేదల ఇళ్లు కూల్చివేస్తున్నారన్న బండి సంజయ్
- తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను కూల్చివేస్తామని హెచ్చరిక
- మూటల కోసమే రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చారని విమర్శ

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం పేదల ఇళ్లను కూల్చివేయడంపై కేంద్ర (మిగతా 2వ పేజీలో)



## గల్ఫ్ దేశాల నేతలతో ప్రధాని మోదీ సంప్రదింపులు

న్యూఢిల్లీ: అమెరికా-ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాల నేతలతో (మిగతా 2వ పేజీలో)

## తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం..



**ఈసారి ఎండలు మామూలుగా ఉండవు!**

- తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతాయన్న ఐఎండీ
- సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పుల ప్రభావం
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45 డిగ్రీలు దాటే అవకాశం
- తమిళనాడులోనూ మూడు నెలల పాటు ఎండల తీవ్రత

## నేడు చంద్రగ్రహణంతో యాదాద్రి ఆలయం మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

యాదగిరిగుట్ట,మార్చి2 : ఈ నెల 3న సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని మూసివేస్తున్నట్టు ఆలయ ఈవో భవానీశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా ప్రధానాలయంతో పాటు ఉపాలయాలు, అనుబంధ దేవాలయాలలో ఉదయం 7 గంటలలోపు సుప్రభాత, నిజాభిషేకం, అర్చనలు ముగించి మూసివేస్తామని వెల్లడించారు. 4వ తేదీన ఉదయం 3 నుంచి 5.30 గంటల వరకు ప్రధానాలయంతో పాటు ఉపాలయాలను తెరిచి గ్రహణ దోష పరిహారార్థం సంప్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం సుప్రభాతం, తిరువారాధన, బాలబోగం, ఆరగింపు, నిజాభిషేకం నిర్వహించి, ఉదయం 8.45 గంటలకు ఉభయ దర్శనాలను ప్రారంభిస్తామని చెప్పారు. చంద్రగ్రహణం సందర్భంగా స్వామివారి సన్నిధిలో రేపు జరిగే హోలికోత్సవాన్ని సోమవారం సాయంత్రం నిర్వహిస్తామని ప్రకటించారు.

## క్రీడాకారులకు ఆర్థిక సాయం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్,మార్చి2 : క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. 2026-2027 బడ్జెట్ లో క్రీడాకారులకు ఆర్థిక సహాయం, ఇతర వసతులపై డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆ రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా పాలసీ తీసుకు వచ్చి క్రీడలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను ఆటల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు. అందులో భాగంగా క్రీడా శాఖకు 2026-2026 బ్జడెట్ లో అధిక నిధుల కేటాయింపుతో పాటు, క్రీడాకారులకు ఆర్థిక సహాయంపై అధికారులతో చర్చించారు. ఒలంపిక్, పారా ఒలంపిక్, అంతర్జాతీయ, జాతీయ ఆటల పోటీల్లో పతకాలు సాధిందించిన వారికి ఆర్థిక సహాయం అందించేలా బ్జడెట్ లో కేటాయింపులు ఉండేలా ప్రతిపాదనలు పంపాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పాఠశాల విద్య నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఆటల్లో ప్రతిభ కనబరుస్తున్న వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ ప్రోత్సహంతోనే విద్యార్థి, యువకులు క్రీడల్లో రాణిస్తారని మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు. క్రీడాకారులకు ఇచ్చే పారితోషికాలపై విధివిధానాలు రూపొందించాలని, వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఓఆ సోనీ బాలాదేవి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం మనమంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మోడీ వల్ల దేశానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. రాషహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమమని అన్నారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు. తనపై అనేక కేసులు పెట్టారని.. పరువు నష్టం దావాలు కూడా వేశారని పేర్కొన్నారు. దేశం కోసం, తమ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని వివరించారు. ఐదేళ్లు చేసిన పోరాటాల వల్ల రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేత అయ్యారని వివరించారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం చేశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఇచ్చిన నేతగా సోనియా పేరు చిరస్తాయిగా ఉంటుందని అన్నారు. త్యాగాలు చేసిన కుటుంబం వారిదని అన్నారు.

# ప్రజల కోణంలో పనిచేయండి

ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సుమారు నాలుగు గంటల పాటు అధ్యక్షులతో సమావేశమై పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల్లోకి వెళ్లే విధానం మార్చుకోవాలని, ఎప్పుడూ ప్రజల మధ్య ఉండాలని పిలుపునిచ్చారు. పదవులు దక్కించుకోవడమే లక్ష్యంగా పని చేయకూడదని, ప్రజల కోణంలో ఆలోచిస్తూ పార్టీని బలపరచాలని సూచించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం పెంచేలా పనిచేయాలని కోరారు. మీరు నిలబడితేనే పార్టీ నిలబడుతుందని, బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని హితవు పలికారు. ప్రత్యర్థి పార్టీపై విమర్శలు చేస్తూ, అధికారంలో ఉండడమే వారి ప్రధాన లక్ష్యమని ఆరోపించారు. ప్రజల సమస్యల కంటే రాజకీయ లాభాలకే ప్రాధాన్యం ఇస్తారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజా సంక్షేమానికే కట్టుబడి ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ సిద్ధాంతమని, అట్టడుగు వర్గాల హక్కుల కోసం పార్టీ పోరాడుతోందని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీలు, మైనార్టీలకు న్యాయం చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. దేశంలో ఉన్నోడి పక్షాన వారు ఉంటే, లేనోడి పక్షాన కాంగ్రెస్ ఉంటుందని వ్యాఖ్యానించారు. మతం, కులం పేరుతో విభజన రాజకీయాలు సరికాదని, ఐక్యతే దేశ బలం అని అన్నారు. అహింస, సత్యం, శాంతి కాంగ్రెస్ ఆత్మ అని పేర్కొన్నారు. శివుడిలా సామాన్యంగా ఉండాలని, అందరికీ అభయహస్తం ఇవ్వాలని సూచించారు. మహిళలకు గౌరవం ఇవ్వాలని, వారికి తగిన ప్రాధాన్యం కల్పించాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల పక్షాన శక్తివంతంగా పనిచేస్తున్నారని అభినందించారు. పార్టీ మరియు ప్రభుత్వాల మధ్య సమన్వయం కొనసాగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. విభేదాలు పక్కనపెట్టి కలిసికట్టుగా పని చేస్తేనే ప్రజల్లో పార్టీపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. సమావేశం అనంతరం జిల్లా అధ్యక్షులను, వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మధ్య నిలబడే నాయకత్వమే పార్టీని బలోపేతం చేస్తుందని మరోసారి స్పష్టం చేశారు.



### 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యా: రేవంత్

తాను 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ఏపీసీసీ చీఫ్ షర్మిల తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాను రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజా సమస్యలపై గళమెత్తానని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ పైరవీలు చేయలేదని తెలిపారు. తన మీద అనేక కేసులు పెట్టారని, కోర్టుకు కూడా వెళ్లానని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లక్ష్యం కూడా అదేనని అన్నారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, రాహుల్ గాంధీ అనేక సమస్యలపై పోరాటం చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్,కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం..

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అత్యధికంగా ఉండనుందని స్పష్టం చేసింది. సాధారణంగా వేసవిలో ఉండే ఉష్ణోగ్రతల కంటే ఈసారి పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని, ముఖ్యంగా వడగాల్పుల రోజులు గణనీయంగా పెరుగుతాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 2001 తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదు కావడం, చలి తీవ్రత తక్కువగా ఉండటం రాబోయే కఠిన వేసవికి సంకేతాలని అధికారులు విశ్లేషిస్తున్నారు.

**తెలంగాణ, ఏపీల్లో పరిస్థితి ఇలా..**

ఈ వేసవిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వడగాల్పులు వీచే రోజుల సంఖ్య 3 నుంచి 15 రోజుల వరకు, కొన్ని ప్రాంతాల్లో అంతకంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణలోని ఉత్తర జిల్లాలపై సూర్యుడు నిప్పులు చెరిగే ప్రమాదం ఉంది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, సిద్దిపేట్, హనుమకొండ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల పైనే నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఎన్సో న్యూట్రల్ పరిస్థితులు ఏర్పడుతుండటంతో వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

**ఆరోగ్య భద్రత ముఖ్యం**

తీవ్రమైన ఎండల కారణంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు బయట తిరగడం తగ్గించుకోవాలని ఐఎండీ సూచించింది. పెరిగే ఉష్ణోగ్రతలు ప్రజల ఆరోగ్యంపైనే కాకుండా నీటి వనరులు, విద్యుత్ డిమాండ్‌పైనా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక సంస్థలు నీటి ఎద్దడి తలెత్తకుండా, వడదెబ్బ మరణాలు సంభవించకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది.

**తమిళనాడులో మిశ్రమ వాతావరణం**

మరోవైపు పొరుగున ఉన్న తమిళనాడులోనూ పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. అక్కడ కూడా మార్చి నుంచి మే వరకు మూడు నెలల పాటు తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ తెలిపింది. ముఖ్యంగా ఆ రాష్ట్ర ఉత్తర జిల్లాల్లో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు కానున్నాయి. అయితే, కోమరిన్ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో పశ్చిమ కనుమల ప్రాంతాల్లోని జిల్లాల్లో మాత్రం రాబోయే రెండు నుంచి ఐదు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఇది స్థానికులకు కాస్త ఉపశమనం కలిగించవచ్చని వాతావరణ కేంద్రం పేర్కొంది. మిగిలిన ప్రాంతాల్లో మాత్రం పొడి వాతావరణంతో పాటు, చెన్నై వంటి నగరాల్లో ఉదయం వేళల్లో పొగమంచు కనిపించే అవకాశం ఉంది.

## గల్ఫ్ దేశాల నేతలతో ప్రధాని మోదీ సంప్రదింపులు

భారత ప్రధాని నరేంద్ర మోదీ చర్చలు జరుపుతున్నారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన భారతీయుల భద్రతపై ఆందోళన నెలకొన్న తరుణంలో ప్రధాని మోదీ.. ఆ దేశాల నేతలకు ఫోన్లు చేసి చర్చిస్తున్నారు. ఈ యుద్ధం సెగ గల్ఫ్ దేశాలపై తీవ్రంగా ఉంది. ప్రధానంగా ఎనిమిది అరబ్ దేశాలపై పడింది. అమెరికా దళాలకు ఆశ్రయం కల్పించిన అరబ్ దేశాలను టార్గెట? చేస్తూ ఇరాన్ దాడులను ఉధృతం చేసింది. ఇది అమెరికాపై ప్రత్యక్ష ప్రభావం కంటే గల్ఫ్ దేశాలు అత్యంత ప్రభావితమవుతున్నాయి. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## ఇగోలు పక్కన పెట్టి పనిచేయండి

స్పష్టం చేశారు. పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు.. మరో పదిమందిని తయారు చేయాలని, పని చేస్తున్న వారిని గుర్తించాలని రాహుల్ గాంధీ వెల్లడించారు. ఇండియా ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐసీసీ అగ్రనేత వివరించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. అనంతగిరి హరితా రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. మార్షల్ ఆర్ట్స్ చేస్తూ డీసీసీ అధ్యక్షులకు క్లాస్ చెప్పారు రాహుల్. జియు జిట్సు అనే మార్షల్ ఆర్ట్‌లో మెళకువలను డీసీసీ అధ్యక్షులకు వివరించారు. మార్షల్ ఆర్ట్స్‌ను వ్యక్తిగత జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఐడియాలజీపై క్లాస్ చెప్పారు. నాయకులు తమ అహంకారాన్ని పక్కన పెట్టి పని చేయాలని రాహుల్ సూచించారు. పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇస్తోందని.. ఇరాన్ వెనక చైనా, రష్యా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మోదీ పూర్తిగా సరెండర్ అయ్యారని.. ట్రంప్‌కు వ్యతిరేకంగా మోదీ పని చేయలేరని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు ముగియడంతో వికారాబాద్ నుంచి హెలికాప్టర్‌లో శంషాబాద్ వెళ్లారు. అక్కడి నుంచి ఏఐసీసీ అగ్రనేత ఢిల్లీకి బయలుదేరి వెళతారు. ఇదిలావుంటే లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వికారాబాద్ పర్యటన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మర్యాదపూర్వకంగా కలిశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లోని హరిత రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధప్రదేశ్ డీసీసీ అధ్యక్షుల 10 రోజుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఆయనతో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు తెలిసింది.

## పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో పడగొడతాం

సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ సాకుతో సామాన్యుల ఇళ్లను కూలిస్తే, తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తామని హెచ్చరించారు. గాంధీ విగ్రహం ఏర్పాటు చేసే సాకుతో వందలాది కుటుంబాలను రోడ్డున పడేయడం గాంధీ సిద్ధాంతాలకే విరుద్ధమని మండిపడ్డారు. గతంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన కాలేజీల కూల్చివేత విషయంలో విద్యార్థుల పరీక్షలను సాకుగా చూపిన ప్రభుత్వం... ఇప్పుడు ఖమ్మంలో కూల్చివేతలు చేస్తున్నప్పుడు ఇంటర్ విద్యార్థుల పరీక్షలు, భవిష్యత్తు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఒవైసీని ప్రసన్నం చేసుకోవడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని బండి సంజయ్ ఆరోపించారు. హిందువులను జైల్లో వేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, దీనికి ప్రజలంతా ఏకమై బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## ప్రజాభిప్రాయం మేరకు నడుచుకోవాలి

అధికారులు ఆ మేరకు కృషి చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారుల తీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకూడదని తేల్చిచెప్పారు. ఈ నెల నుంచి కనీసం 80 శాతం నుంచి 90 శాతం తగ్గకుండా పబ్లిక్ పర్సెప్షన్ ఉండాలని స్పష్టం చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనలో 'పబ్లిక్ పర్సెప్షన్' కు అధిక ప్రాధాన్యతని స్తున్నారు. సోమవారం ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ..'పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు తలెత్తుతున్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఆర్టీసీ బస్సు సర్వీసులు బావున్నా.. ఆర్టీసీ బస్ స్టేషన్‌లో సౌకర్యాలు, ఔట్ సోర్సింగ్ సర్వీసులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలి.

## ఇరాన్ ప్రతీకార దాడులు ముమ్మరం

చెందిన ప్రముఖ వార్త 'అల్ హదత్' పేర్కొంది. దక్షిణ లెబనాన్ ప్రాంతంలోని హెజ్‌బొల్లా స్థావరాలపై సోమవారం ఇజ్రాయెల్ రక్షణ దళంవైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో మహ్మద్ రాడ్ (ఓనీఠజీపపజీట ఖీజీజీట) మృతి చెందారు. ఈ ఉగ్రసంస్థకు చెందిన మరికొందరు ఉన్నతాధికారులు కూడా తమ దాడుల్లో మృతి చెందారని ఐడీఎఫ్ తెలిపింది. అయితే వారి వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 31 మంది మృతిచెందగా.. 149 మంది గాయపడినట్లు లెబనాన్ ప్రకటించింది. హెజ్‌బొల్లా నేతలు లెబనాన్ రక్షణ కంటే ఇరాన్ కోసం ఎక్కువ పని చేశారని, వారి చర్యలకు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఐడీఎఫ్ అధికారి రఫీ హెచ్చరించారు. మొదట హెజ్‌బొల్లా తమపై రాకెట్ దాడులకు పాల్పడడం వల్లే ప్రతి దాడులు చేశామని ఆయన తెలిపారు. మరోసారి వారు ఇటువంటి చర్యలకు దిగకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా.. లెబనాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, కీలక నేతల కార్యాలయాలపై దాడులు చేపట్టామన్నారు. హెజ్‌బొల్లా రాజకీయ, సైనిక విభాగాల్లో కీలక పాత్ర పోషించే రాడ్ మృతి ఆ సంస్థకు కోలుకోలేని దెబ్బని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. హెజ్‌బొల్లా ఆయుధాలను, కమాండ్ సెంటర్లను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ 'ఆపరేషన్ రోరింగ్ లయన్'ను వేగవంతం చేసింది. మరిన్ని దాడులు చేయడానికి ముందు దక్షిణ లెబనాన్‌లోని 50 గ్రామాలను ఖాళీ చేయాల్సిందిగా అక్కడి ప్రజలకు సూచించినట్లు ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు.

**ఇరాన్ ప్రతీకార దాడులు ముమ్మరం**

అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇప్పటికే అనేక భవనాలు, కీలక స్థావరాలు నేలమట్టం అయ్యాయి. అయితే తాజాగా సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్‌కో రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి చేసినట్లు తెలుస్తోంది. రాస్ తనురాలోని ఈ రిఫైనరీపై షాహెద్-136 డ్రోన్‌తో దాడి చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్నాయి. ఈ దాడి ప్రభావం చమురు ధరలపై ఉంటుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మీడియా కథనం ప్రకారం.. సోమవారం ఇరాన్ అరామ్ కో రిఫైనరీపై దాడి చేసింది. ఈ దాడి కారణంగా చమురుశుద్ధి కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటన నేపథ్యంలో ర్గి÷నైరీని తాత్కాలికంగా మూసివేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే, ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని సమాచారం. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆస్తి, ప్రాణనష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులకు ఇరాన్ ప్రతీకార

దాడులకు దిగిన తరువాత చమురు ధరలు గణనీయంగా పెరిగాయి.

# కాంగ్రెస్ పాలనపై వద్దిరాజు రవిచంద్ర మండిపాటు




హైదరాబాద్ (వాయిస్ టుడే) : రాష్ట్రంలో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని, పేదల ఇండ్లను కూల్చడమే పాలకులు ఒక పనిగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యమంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, వాస్తవానికి రాష్ట్రంలో కొనసాగుతున్నది "బుల్డోజర్ల రాజ్యం" అని తీవ్ర విమర్శలు గుప్పించారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రామగుండం, మహబూబ్‌నగర్, వెలుగుమట్ల ప్రాంతాల్లో పేదల ఇండ్లు, దివ్యాంగుల గూళ్లు కూల్చివేయడం దురదృష్టకరమన్నారు. హైడ్రా పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు జాడే కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.




కాంగ్రెస్ నాయకులు పాలనలో విఫలమై "డైవర్షన్ పాలిటిక్స్" చేస్తున్నారని విమర్శించారు. మూసీ సుందరీకరణ, గాంధీ సరోవర్ పేరుతో అపార్టుమెంట్లు, పక్కా ఇండ్లను నేలమట్టం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ తెలంగాణలో నెలకొన్న పరిస్థితులపై దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల ముందు వరంగల్, కామారెడ్డి డిక్లరేషన్ల ద్వారా 432కు పైగా హామీలు ఇచ్చారని, అందులో ముఖ్యంగా ప్రకటించిన 2 లక్షల ఉద్యోగాల్లో ఎంతమేర భర్తీ జరిగిందో సమీక్షించాలని కోరారు. బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో "బుల్డోజర్ రాజ్" అంటూ విమర్శించే రాహుల్ గాంధీ , తెలంగాణలో పేదలపై జరుగుతున్న కూల్చివేతలపై మౌనం పాటించడం విచారకరమన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో జీవిస్తున్న పేదల గుడిసెలను పోలీస్ బలగాలతో కూల్చివేయడం ఇరాన్, గాజా పరిస్థితులను తలపిస్తోందని వ్యాఖ్యానించారు.

బాధితులకు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చినట్లుగా తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇండ్లు కట్టించి న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, గాంధీ నాయక్, బొమ్మెర రాంమూర్తి, డాక్టర్ కురవ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా ఇస్నాపూర్

**ఇస్నాపూర్ మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

**రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు సంక్షేమ.. పథకాలు..**

**పారిశుద్ధ్యం, మంచినీరు, విద్యుత్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి**



పటాన్ చెరు : నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటీని ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులతో కలిసి రాష్ట్రంలోని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లకడారం వార్డు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సుమలత అధ్యక్షతన ఏర్పాటు చేసిన పురపాలిక తొలి పాలకవర్గ సమావేశానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా 5 మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి మున్సిపల్ సమగ్ర అభివృద్ధి కోసం ఇప్పటికే 15 కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రతి వార్డు పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల కోసం వీటిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఐదు సంవత్సరాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. రాబోయే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని మంచినీరు, విద్యుత్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి వార్డుని అభివృద్ధి పతంలో ముందుకు తీసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవి రెడ్డి, కమిషనర్ వెంకట కిషన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరులో ఘనంగా ఆర్యవైశ్య మహిళా విభాగం మహిళా దినోత్సవ వేడుకలు**



పటాన్చెరు : ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యుల గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని వాసవి ఫంక్షన్ హాలులో సోమవారం ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దం క్రితం వరకు మహిళలు వంటిల్లుకే పరిమితమయ్యే వారిని.. నేడు అన్ని రంగాల్లో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నెలకొల్పారని అన్నారు. అన్ని రంగాల్లో సమాన అవకాశాలు లభిస్తున్నప్పటికిని.. వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం లేదని అన్నారు. సమాజంలో ఆడపిల్లల చదువుకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి సహాయ సహకారాలతో మహిళా సంక్షేమం ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ హారిక విజయ్ కుమార్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు మాజీ డిప్యూటీ మేయర్ ఇఫ్తార్ విందు



సికింద్రాబాద్, మార్చ్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి): రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి తార్నాక లోని తమ నివాసంలో ముస్లిం సోదరుల కోసం ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్‌కు చెందిన ముస్లిం సోదరులు, యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, రంజాన్ మాసం త్యాగం, సహనం, మానవత్వం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. మతాలకతీతంగా అందరూ ఐక్యతతో జీవించాలన్నదే ఈ పండుగ అసలైన సందేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులు, శ్రీలత శోభన్ రెడ్డి, శోభన్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి సేవాభావాన్ని కొనియాడారు. ఇలాంటి సౌహార్ద కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అభిప్రాయపడ్డారు.




## పాశమైలారం పారిశ్రామిక ఎస్టేట్‌లో భద్రత అవగాహన 55వ ర్యాలీ

**55వ జాతీయ భద్రత దినోత్సవం వేడుకలను ఇన్స్పెక్టర్ శ్రీవిద్య, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గౌరీ శంకర్ నిర్వహించారు.**

సంగారెడ్డి జిల్లా,పటాన్ చెరువు నియోజకవర్గం, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో పాశమైలారం పారిశ్రామక స్టేట్ లో పరిశ్రమల ఇన్స్పెక్టర్ శ్రీవిద్య, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో 55వ జాతీయ భద్రత దినోత్సవం వేడుకలను మరియు జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు, అనంతరంఇరువురు మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఉన్న పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతంగా చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు, భద్రత నియమాలు మరియు నిబంధనాలను కచ్చితంగా పాటించాల్సిన ప్రాముఖ్యతను వివరించారు, ఎటువంటి రాజులేకుండా భద్రతను అమలు చేయాలని అన్నారు, సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్ధారించడం మరియు ప్రమాదాల నివారణలో యజమాన్యం మరియు కార్మికులు ఇద్దరు సమాన బాధ్యతను వహించాలని అన్నారు, సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను నిర్మించే దిశగా సమిష్టి బాధ్యత యొక్క బలమైన సందేశంతో ర్యాలీని నిర్వహించడం ముగించడం జరిగిందని అన్నారు.

## తెలంగాణ ప్రజలకు హోళి పండుగ శుభాకాంక్షలు : ఎంపీ వద్దిరాజు



హైదరాబాద్ (వాయిస్ టుడే) : రంగుల పండుగ హోలీ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.వసంత కాలంలో హిందువులు జరుపుకునే ఈ పండుగ అనాది కాలం నుంచి ఆచారంగా వస్తున్నదని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.కాముని దహనం చేసిన తెల్లారి చిన్నా పెద్ద కులాలకు అతీతంగా ఆనందంతో గెంతులేస్తూ ఈ పండుగను జరుపుకుంటారని, మహిళలు తమ ఇండ్ల ముందు రంగురంగులతో ఆకర్షణీయంగా ముగ్గులేస్తారని ఎంపీ రవిచంద్ర వివరించారు.రసాయనాలతో (కెమికల్స్) కూడిన రంగుల జోలికి పోకుండా సహజసిద్ధమైన వాటినే ఉపయోగించాలని, ఈత రాని వాళ్లు చెరువులు,కుంటలు, స్విమ్మింగ్ పూల్స్ కు దూరంగా,గొడవలు పెట్టుకోకుండా ఆనందోత్సాహాల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాల్సిందిగా ఎంపీ వద్దిరాజు యువతకు హితవు పలికారు.ఈ రంగుల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు,ఇతర రాష్ట్రాలు,పలు దేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన తెలంగాణ బిడ్డలకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సైన్స్‌తోనే మానవ మనుగడ



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : సైన్స్ అభివృద్ధి ద్వారానే మానవ జీవితం ముందుకు సాగుతుందని పీఎం శ్రీ జి ప ఉ పా(బాలుర) యాదగిరిగుట్ట ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖాధికారి శరత్ యామిని అన్నారు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు సందర్భంగా సైన్స్ క్విజ్ వ్యాస రచన ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సి వి రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ లో కాంతికి సంబంధించిన పరావర్తనం వక్రీభవనం సంపూర్ణాంతర పరివర్తనానికి ప్రయోగాలు అయస్కాంతత్వం విద్యుత్ బెర్నౌలి సూత్రాలకు అనువర్తనాలను విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారం ప్రోత్సాహంతో ప్రదర్శించడం ఎంతో ఆసక్తిదాయకంగా జరిగింది జీవశాస్త్రానికి సంబంధించిన అంశాలను చూపరులను ఎంతగానో ఆకర్షించాయి విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రదర్శనలను ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి బహుమతి ప్రదానం చేయడం జరిగింది ఆ కార్యక్రమం లో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు చింతోజు శ్రావణ్ కుమార్ ఉదయశ్రీ జీవశాస్త్ర ఉపాధ్యాయులు బలరాజ్ జ్యోతి నీరజ రాధిక బీబీరాణి విజయరాణి సయ్యద్ ఖాన్ సుజాత అర్జున్ కరుణాకర్ ఉత్సాహంగా పాల్గొన్నారు.



## యాదాద్రిలో హేలీకోత్సవం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో మంగళవారం వసంతోత్సవం(హోలీకోత్సవం) సందర్భముగా చంద్ర గ్రహణము కారణమున ముందు రోజైన 02.03.2026 ఈ రోజు హోలీ కార్యక్రమము నిర్వహించుట జరిగింది. హోలీ పండుగ సందర్భంగా ఉత్సవమూర్తులను వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో ఆలయ ప్రధానార్చకులు కాండురి వేంకట చార్యులు. పాల్గొని వసంతోత్సవ వేడుక విశిష్టతను భక్తులకు వివరించారు. ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ వేడుకలు జరుపుకొన్నారు. తదుపరి ఆలయ అధికారులు , కె సీతారామ చారి పర్యవేక్షకులు , అర్చకులు , సిబ్బంది సమక్షంలో కామదహణము కార్యక్రమము నిర్వహించుట జరిగినది

## రసాయన శాస్త్రంలో శ్రీనివాస్ నక్కాకు పీహెచ్.డీ.



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శ్రీనివాస్ నక్కా డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఎల్సీ–ఎంఎస్ పద్ధతి కోసం వ్యూహాత్మక విధానాలు ాాుఎణ, గ్రీన్ కెమిస్ట్రీ సూత్రాలను ఉపయోగించి ఫార్మాస్యూటికల్స్ లో చీణూ=×ల అభివృద్ధి' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఆధునిక ఔషధ తయారీలో కీలకమైన భద్రతా సమస్య అయిన నైట్రోసమైన్ ఔషధ పదార్థ సంబంధిత మలినాలను (NDSRI\T) గుర్తించడం, నియంత్రించడంపై డాక్టర్ శ్రీనివాస్ పరిశోధన దృష్టి సారించినట్టు తెలియజేశారు. సిప్రోఫ్లోక్సాసిన్, మోక్సిఫ్లోక్సాసిన్ వంటి యాంటీబయాటిక్స్, అసెక్లోఫెనాక్, మెఫెనామిక్ యాసిడ్ వంటి యాంటీ ఇన్ఫ్లమేటరీ ఔషధాలు, ఆల్ఫా–1 బ్లాకర్ టామ్సులోసిన్ వంటి కీలకమైన ఔషధ తరగతులలో NDSRIలను లెక్కించడానికి వీలుగా అత్యంత సున్నితమైన UPLC-MC/MS పద్ధతులను ఈ అధ్యయనంలో అభివృద్ధి చేసినట్టు వివరించారు. ఇవి సురక్షితమైన మందులని, నియంత్రణకు ఉపకరిస్తాయన్నారు.

డాక్టర్ శ్రీనివాస్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సవాళ్లను పరిష్కరించే ప్రభావవంతమైన పరిశోధనలకు గీతం నిబద్ధతను ఈ విజయం ప్రతిబింబిస్తోందని తెలిపారు.



## నారాయణ పాఠశాలలో "ఫ్యూషన్ ఫిస్టా" వేడుకలు

సికింద్రాబాద్/మేడిపల్లి , మార్చి 02 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉప్పల్ నారాయణ పాఠశాలలో సోమవారం వార్షికొత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కారక్రమానికి ముఖ్య అథిథులుగా పాఠశాల జి.యం. సగోపాల్ రెడ్డి, ఎన్. జి. జోన్. ఎ జి యం బాల పరమేశ్వర్ రావు, ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్ ఆర్ ఎన్. డి హెడ్స్ హజరై దీప ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో పేక్షకులను ఆకట్టుకున్నారు. సామాజిక సందేశాలతో కూడిన ప్రదర్శనలు ప్రత్మేక ఆకర్షణగా నిలిచాయి. విదార్థుల ప్రతిభను అభినందిస్తూ ముఖ్య అతిథులతో విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ముఖ్యమని తెలిపారు. తరువాత విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాలు, వెయిట్ లిఫ్టింగ్, కరాటే రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ముఖ్య అతిథులు విద్యార్థులను అభినందిస్తూ భవిషత్తులో ఉన్నత స్థానాలను అదిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వార్షిక నివేదికను సమర్పించారు. గత విద్యా సంవత్సరంలో విద్యార్థులు సాధించిన విజయులను వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కూడా పాల్గొన్నారు.

## లాలాగూడలో మద్యం మత్తులో యువకుడిపై బ్లేడ్తో దాడి

### ఇద్దరు యువకులు అరెస్ట్...

సికింద్రాబాద్, మార్చ్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి): మద్యం మత్తులో ఓ యువకుడిపై బ్లేడ్తో దాడి చేసిన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన జాన్ (19), ఎస్.కే. షాకీర్ (19) స్నేహితులు. తుకారాంగేట్ రియో పాయింట్ వద్ద అదే ప్రాంతానికి చెందిన గోపీచంద్ అనే యువకుడు తన స్నేహితుడితో మాట్లాడుతున్న సమయంలో మద్యం సేవించి అక్కడికి వచ్చిన జాన్, షాకీర్‌లు అతనితో వాగ్వాదానికి దిగారు. మాటామాటా పెరగడంతో ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో షాకీర్ తన జేబులో ఉన్న బ్లేడ్‌తో గోపీచంద్‌పై దాడి చేయడంతో అతని చేతికి గాయమైంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన యువకుడిని చికిత్స కోసం తరలించారు. అనంతరం దాడికి పాల్పడిన షాకీర్, జాన్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

### రూ.13,250 నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం

సికింద్రాబాద్, మార్చ్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి): గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఏడుగురిని లాలాగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ విజయ్ తెలిపిన వివరాల ప్రకారం, లాలాపేటలోని కార్తీక్ గార్డెన్స్‌లో సోమవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. విశ్వసనీయ సమాచారంతో సికింద్రాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్, లాలాగూడ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో జగన్నాథరావు, వెంకట ఐలయ్య, మహ్మద్ సలీమ్, రామచంద్ర రాజు, గంట శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, బాలకృష్ణలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.13,250 నగదు, 7 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



## మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలి: ఎంఎస్ఎఫ్

సికింద్రాబాద్, మార్చ్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణలో ఎస్సీ రిజర్వు లోక్‌సభ స్థానాలు ఉన్నప్పటికీ మాదిగలకు ఒక్క స్థానం కూడా కేటాయించలేదని కాంగ్రెస్ పార్టీపై ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలలో కనీసం ఒకటి మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏప్రిల్‌లో తెలంగాణకు చెందిన రాజ్యసభ సభ్యులు అభిషేక్ సింఘ్వీ మరియు సురేష్ కుమార్ రెడ్డి పదవీకాలం ముగియడంతో రెండు స్థానాలు ఖాళీ అవుతున్నాయని తెలిపారు. వాటి భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలై, ఈ నెలలో ఎన్నిక జరగనుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలలో కనీసం ఒకటి మాదిగలకు కేటాయించి చిత్తశుద్ధిని చాటుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను డిమాండ్ చేశారు. మాదిగ సమాజానికి పార్లమెంటులో ప్రాతినిధ్యం లేకుండా చేయడం అన్యాయమని, రాజ్యసభలోనైనా అవకాశం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో సమాజం తీవ్ర ఆగ్రహానికి లోనవుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు తోకల చిరంజీవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# హోలీ.. సరదాల రంగేళీ!

### సందడి వెనుక ప్రమాదం.. జరభద్రం

### నిపుణుల సూచనలు పాటిస్తే సరి..

### డాక్టర్ ఎం. మనోజ్ రెడ్డి మెడికల్ ఆఫీసర్, యూపీహెచ్ సీ, ముషీరాబాద్



హైదరాబాద్, మార్చి 2 (వాయిస్ టుడే) : "హోలీ" రంగుల పండుగ; ఈ పండుగ అనేది వివిధ రంగుల మధ్య ఆనందం, ఐక్యత, సంతోషాలను జరుపుకునే ఉత్సవం. అయితే, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే హోలీ రంగులు చర్మం మరియు జుట్టుపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. కాబట్టి శాశ్వత నష్టం భయంలేకుండా పండుగ ఆనందాన్ని ఆస్వాదించేందుకు ముందస్తు మరియు అనంతర సంరక్షణ చాలా అవసరం.

### హోళీ రంగుల వల్ల కలిగే ప్రమాదాలు - అవగాహన

హోలీ సమయంలో ఉపయోగించే తక్కువ ధరలో లభించే సింథటిక్ రంగుల్లో సీసం , పాదరసం , అస్బెస్టాస్ వంటి హానికర రసాయనాలు ఉండే అవకాశం ఉంది. ఇవి కింది సమస్యలకు దారితీయవచ్చు:

**1. చర్మ రాపిడి మరియు అలర్జీలు**

సింథటిక్ రంగులలోని కఠిన రసాయనాలు చర్మం యొక్క సహజ పీహెచ్ సమతౌల్యాన్ని దెబ్బతీస్తాయి. దీని వల్ల దద్దుర్లు, మంట, ఎర్రదనం, తీవ్రమైన సందర్భాల్లో రసాయన దహనం కూడా కలగవచ్చు.

**2. పొడితనం మరియు నీరసం**

రంగుల్లోని రసాయనాలు చర్మం మరియు జుట్టులోని సహజ తైలం ను తొలగిస్తాయి. దీని వల్ల చర్మం పొడిగా మారి, పొరలు వదలడం మరియు సున్నితత్వం పెరగడం జరుగుతుంది.

**3. జుట్టు నష్టం**

హోలీ రంగులలోని రసాయనాలు జుట్టు కేరటిన్ నిర్మాణాన్ని బలహీనపరుస్తాయి. దీని ఫలితంగా జుట్టు విరగడం, స్ప్లిట్ ఎండ్స్ రావడం, మెరుపు తగ్గడం జరుగుతుంది. తల చర్మానికి రాపిడి కలగవచ్చు.

**4. కళ్లకు రాపిడి**

కళ్లలోని మృదువైన కణజాలం రసాయనాలకు అత్యంత సున్నితమైనది. రంగులు కళ్లలో పడితే మంట, ఎర్రదనం, నీరు కారడం, తీవ్రమైన సందర్భాల్లో కార్నియా గాయాలు లేదా తాత్కాలిక చూపు సమస్యలు కలగవచ్చు.

### హోళీ రంగుల నుంచి చర్మాన్ని ఎలా రక్షించాలి?

### ఏ. హోళీకి ముందు చర్మ సంరక్షణ

**1. నూనె రాయడం**

కొబ్బరి నూనె, బాదం నూనె, ఆవ నూనె వంటి సహజ నూనెలతో శరీరమంతా రాయాలి. ఇది చర్మంపై ఒక రక్షణ పొరను ఏర్పరచి రంగులు లోపలికి చొచ్చుకుపోకుండా కాపాడుతుంది. చెవుల వెనుక, మెడ, మడతల ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

**2. మాయిశ్చరైజర్ ఉపయోగించడం**

హయాలురానిక్ యాసిడ్, సెరమైడ్స్, గ్లిసరిన్ వంటి పదార్థాలు ఉన్న గట్టి మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. ఇది చర్మాన్ని తేమతో నింపి రసాయనాల ప్రభావాన్ని తగ్గిస్తుంది.

**3. సన్‌స్క్రీన్**

ఎస్ పీ ఎఫ్ 30 లేదా అంతకంటే ఎక్కువ ఉన్న బ్రాడ్-స్పెక్ట్రమ్ సన్‌స్క్రీన్ ఉపయోగించాలి. ప్రతి రెండు గంటలకు ఒకసారి మళ్లీ రాయాలి.

**4. గోళ్ల సంరక్షణ**

డార్క్ నెయిల్ పాలిష్ రాసుకోవడం వల్ల రంగులు గోళ్లపై ముద్ర పడకుండా ఉంటుంది. క్యూటికల్స్‌పై పెట్రోలియం జెల్లీ రాయడం మంచిది.

**5. లిప్ బామ్**

ఎస్ పీ ఎఫ్ ఉన్న లిప్ బామ్ ఉపయోగించడం వల్ల పెదవులు పొడిబారకుండా మరియు రసాయనాల నుంచి రక్షించబడతాయి.

### హోళీ తరువాత చర్మ సంరక్షణ

**1. మృదువైన క్లెన్సర్ ఉపయోగించండి**

సల్ఫేట్-రహిత, మైల్డ్ క్లెన్సర్‌తో రంగులు తొలగించాలి. కఠినమైన సబ్బులు, స్క్రబ్‌లు వాడకండి.

**2. నూనె తొలగించడం**

హోలీ ముందు రాసుకున్న నూనెను సున్నితమైన క్లెన్సర్‌తో తొలగించాలి.

**3. లోతైన మాయిశ్చరైజింగ్**

తేమ కోల్పోయిన చర్మానికి గట్టి మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. పొడిగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

**4. రాపిడిని తగ్గించడం**

అలోవెరా జెల్ లేదా కాలమైన్ లోషన్ ఉపయోగించాలి. చల్లటి కాంప్రెస్ ఉపయోగించడం వల్ల ఎర్రదనం తగ్గుతుంది.

**5. వేడి నీరు వాడకండి**

రంగులు కడిగేటప్పుడు గోరువెచ్చని నీటిని మాత్రమే ఉపయోగించాలి.

**6. హైడ్రేటింగ్ ఫేస్ ప్యాక్**

తేనె మరియు అలోవెరాతో తయారుచేసిన ఫేస్ ప్యాక్ చర్మాన్ని తేమతో నింపుతుంది.

### హోళీ రంగుల నుంచి జుట్టును ఎలా రక్షించాలి?

### హోళీకి ముందు జుట్టు సంరక్షణ

**1. నూనె మసాజ్**

కొబ్బరి, ఆలివ్ లేదా ఎరండ నూనెతో తల మరియు జుట్టుకు మసాజ్ చేయాలి.

**2. జుట్టు కట్టుకోవడం**

జుట్టును బన్ లేదా జడగా కట్టుకోవడం వల్ల రంగుల ప్రభావం తగ్గుతుంది.

**3. హెయిర్ సీరమ్**

హెయిర్ సీరమ్ రాయడం వల్ల జుట్టు పై రక్షణ పొర ఏర్పడుతుంది.

**4. తల కప్పుకోవడం**

స్కార్ఫ్ లేదా టోపీతో జుట్టును కప్పుకోవచ్చు.

### హోళీ తరువాత జుట్టు సంరక్షణ

**1. గోరువెచ్చని నీటితో కడగండి**

మొదట గోరువెచ్చని నీటితో జుట్టును బాగా కడగాలి.

**2. మైల్డ్ షాంపూ**

సల్ఫేట్-రహిత మృదువైన షాంపూ ఉపయోగించాలి. అవసరమైతే రెండు సార్లు కడగాలి.

**3. డీప్ కండిషనింగ్**

డీప్ కండిషనింగ్ మాస్క్ లేదా హెయిర్ ప్యాక్ కనీసం 30 నిమిషాలు ఉంచాలి.

**4. హెయిర్ సీరమ్**

తడి జుట్టుకు సీరమ్ రాసి చిక్కులు తొలగించాలి మరియు మెరుపు ఇవ్వాలి.

**5. హీట్ స్టైలింగ్ నివారించండి**

కొన్ని రోజులు హెయిర్ డ్రైయర్ లేదా స్ట్రెయిటెనర్ వాడకండి.

**6. సహజ రిన్స్**

నిమ్మరసం లేదా ఆపిల్ సైడర్ వెనిగర్‌తో జుట్టు కడిగితే మిగిలిన రంగులు తొలగించవచ్చు.

హోలీ పండుగను సంపూర్ణంగా ఆస్వాదించండి కానీ ఈ సూచనలు మాత్రం పాటించండి. తద్వారా మీతో పాటుగా మీ ప్రియమైన వారు కూడా సురక్షితంగా ఉండగలరు.

# లోక్ సభ స్థానాల్లో మాదిగలకు కాంగ్రెస్ ఒక్క టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేసింది

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవిందు నరేష్ మాదిగ

### అధిష్టానాన్ని ఒప్పించి మాదిగలకు రాజ్యసభ వచ్చేలా చూడాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిదే...



సికింద్రాబాద్ మార్చ్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ప్రస్తుతం భర్తీ కాబోతున్న రాజ్యసభ స్థానాలలో కాంగ్రెస్ మాదిగలకు ఒక స్థానం కేటాయించాలని, గత లోక్ సభ ఎన్నికల్లో ఒక్క టికెట్ కూడా ఇవ్వకుండా మాదిగలకు చేసిన అన్యాయాన్ని ఇప్పటికైనా సరిదిద్దుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ, ఎం.ఎస్.పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగలు డిమాండ్ చేశారు.

ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం నుండి మాదిగలకు పార్లమెంట్ లో రాజకీయ ప్రాతినిధ్య లేకుండా కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ నుండి పార్లమెంట్ లో ఒసిలకు, బీసీలకు, ఎస్టీలకు అలాగే ఎస్సీలలో మాలలకు ప్రాతినిధ్యం ఉందని అన్నారు . కానీ ప్రాతినిధ్యం లేని కులం మాదిగలు మాత్రమే అని అన్నారు. ఇప్పటికే రాజ్యసభలో ప్రాతినిధ్యం కలిగి ఉన్న రెడ్డి, బీసీ సామాజిక వర్గానికి బదులు అసలే రాజకీయ ప్రాతినిధ్యం లేని మాదిగలకు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. గతంలో మాజీ సీఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో మాదిగలకు ఏకకాలంలో రాజ్యసభలోను, లోక్ సభ లోను ప్రాతినిధ్యం కల్పించారని అన్నారు. లోక్ సభలో మంద జగన్నాథం తో పాటు రాజ్యసభలో నంది ఎల్లయ్య మాదిగ సామాజిక వర్గం నుండి అన్నారు. అలాగే మాజీ తాజా ఆంధ్ర ప్రదేశ్ సీ.ఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏకకాలంలో టీడీపీలో తెలంగాణ నుండి ఇద్దరు మాదిగలు లోక్ సభ లో ఉన్నారు. అని అందులో ఒకరు మంద జగన్నాథం మరొకరు సుగుణ కుమారి. అదే సమయంలో టీడీపీ నుండి మరొకరు రాజ్యసభలో మాదిగ సామాజిక వర్గం నుండి ఆకారపు సుదర్శన్ ఉన్నారు. కానీ రేవంత్ రెడ్డి కాలంలో మాదిగలు లోక్ సభలో, రాజ్యసభలోను ఒక్కరు కూడా లేకుండా పోయారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడులతో పోల్చుకుంటే మాదిగలకు సరైన ప్రాతినిధ్యం, గుర్తింపు ఇవ్వడంలో రేవంత్ రెడ్డి చాలా వెనుకబడి ఉన్నాడని స్పష్టం చేశారు. మాదిగ బిడ్డే ముఖ్యమంత్రిగా ఉన్నాడని అనుకోవాలని మాదిగలకు గొప్పలు చెప్పుకున్న రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం మాదిగ జాతిపై సవతి ప్రేమను చూపుతున్నాడని అన్నారు. ఇప్పుడు చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. కాబట్టి రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి మాదిగలకు కేటాయించే విధంగా అధిష్టానాన్ని ఒప్పించి న్యాయం చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీదనే ఉందని అన్నారు. రాజ్యసభలో రెడ్డిలకు ప్రాతినిధ్యం ఉన్న తర్వాత కూడా మళ్లీ రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలని చూడడం రెడ్ల పాలనకు పరాకాష్టగా మారుతుందని అన్నారు. రాజ్యసభ స్థానాల్లో మాదిగలకు న్యాయం జరిగే వరకు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు అవసరమనుకుంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ఆందోళనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు టి.వి నరసింహా మాదిగ, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామరపు శ్రీనివాస్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షుడు ఇటిక కిషన్ మాదిగ , ఎం.ఎం.ఎస్ నాయకురాలు అంబిక మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా నాయకులు నరవ దాసు మాదిగ, దవ శివ ప్రసాద్ మాదిగ, ఎడ్లరుద్రి మాదిగ, శ్రీనివాస్ హోలీ దాసరి, వనం నర్సింగ్ రావు మాదిగ, తుమల శివ ప్రసాద్ మాదిగ, డప్పు మహేష్ మాదిగ, ఐతపక్క హరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ చిత్తశుద్ధి ఉంటే... పార్లమెంటులో ప్రవేట్ బిల్లు పెట్టాలి

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను పూర్తిగా అమలు చేయాలి

## రాహుల్ గాంధీకి రాజేందర్ పటేల్ గౌడ్ బహిరంగలేఖ



హైదరాబాద్, మార్చి 02: (వాయిస్ టుడే) : కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించేలా కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి రానున్న బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంట్ లో ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీకి బీసీ డిమాండ్లపై రాజేందర్ పటేల్ గౌడ్ సోమవారం బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా రాజేందర్ పటేల్ గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగనన జరిగి, జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి చట్టబద్ధంగా దక్కాలన్న రాహుల్ గాంధీ నినాదాన్ని, ఆచరణలో చూపించడానికి తెలంగాణ రాష్ట్రాన్ని సామాజిక న్యాయానికి ఒక మోడల్ గా రాహుల్ గాంధీ చేయాలని ఆయన కోరారు. అతి త్వరలో భర్తీ చేయబోయే రెండు రాజ్యసభ స్థానాలలో ఒకటి బీసీకి, రెండవది ఎస్సీ ఎస్టీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రానికి సంబంధం లేని వారిని, ఇప్పటికే తమ జనాభా దామాషా కంటే ప్రాతినిధ్యం ఎక్కువగా రాజకీయంగా ఉన్న అగ్రకులాలకు అవకాశం ఇవ్వకుండా బీసీలకే ఇవ్వాలని ఆయన కోరారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పోస్టులలో, ప్రభుత్వ కాంట్రాక్టులలో, రాష్ట్ర బడ్జెట్ లో, అన్ని స్థాయిలోనూ తెలంగాణలో జరిగిన కులగనన ఆధారంగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రంలో లక్షలాదిమంది ఉన్నత విద్యను అభ్యసించే పేద బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఈబీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు, ఫీజుల రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాహుల్ గాంధీ ఆదేశించాలని ఆయన కోరారు ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రకుల ఆధిపత్య వర్గాల దాడిలో రెండు నెలల పసికందు మరణించిన విషయంలో రాహుల్ గాంధీ తక్షణమే జోక్యం చేసుకొని నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని, బీసీ కుటుంబాలను ఆదుకోవాలని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా బీసీలకు కూడా బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని రాజేందర్ పటేల్ గౌడ్ కోరారు. రాష్ట్ర జనాభాలో అత్యధిక జనాభా ఉన్న బీసీల ఆకాంక్షలను గౌరవించకపోతే, బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా తగ్గదని, దేశంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి జాబితాల ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా చేరుతుందని రాజేందర్ పటేల్ గౌడ్ హెచ్చరించారు.



## మహిళా దినోత్సవ ప్రత్యేక సభ్యత్వం నమోదు - డిపాజిట్ మేళా బ్రోచర్ విడుదల

హైదరాబాద్ (వాయిస్ టుడే) : సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ ప్రత్యేక సభ్యత్వం నమోదు మరియు డిపాజిట్ మేళా కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను మున్సిపల్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ T. శ్రీదేవి ఐఏఎస్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా శ్రీదేవి చేతుల మీదుగా కొత్త సభ్యులకు సభ్యత్వ ఫారాలు అందజేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఈ ప్రత్యేక సభ్యత్వం మరియు డిపాజిట్ మేళా దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. మహిళలు సమూహాలుగా చేరి సొసైటీ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు రెండ్ల రాజేష్ , కార్యదర్శి T. స్వరాన్ రాజ్, ఉపాధ్యక్షుడు T. జయహరి గౌడ్, కోశాధికారి G. ప్రశాంత్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ G. అనురాధ, డైరెక్టర్లు R. శ్రీలక్ష్మి, కనుకుంట్ల స్వామి , ఎం . రవీంద్ర కుమార్ , టీ . రాజీవ్ చందు పాల్గొన్నారు. అలాగే TGSA అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మరియు సచివాలయ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు రమాదేవి సహా వివిధ సంఘాల నాయకులు ప్రత్యేకంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీపాదరావు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి



తొర్రూరు, మార్చి 2 వాయిస్ టుడే : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని బోప్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్, 7వ వార్డు కౌన్సిలర్ మాడుగుల భవానిలత అన్నారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాదరావు ఒకరని, వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావు అని, ఆయన ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు. తండ్రి బాటలో మంత్రి శ్రీధర్ బాబు నడుస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాడని తెలిపారు. రాజకీయాలకు వన్నె తీసుకువచ్చాడని కొనియాడారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఓలేటి లక్ష్మణాచార్యులు, గోశాల కన్వీనర్ కర్ర అశోక్ రెడ్డి, సిపిఐ నాయకులు గూడేల్లి ఎల్లయ్య, స్థానికులు మాడుగుల పుల్లమ్మ,రామగిరి భాస్కరాచారి, ముత్యం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### శుభ్రత,రికార్డుల నిర్వహణ,హాజరు నమోదు పట్ల క్రమశిక్షణ పాటించాలి

### ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలి: కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: హనుమకొండ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ భవనం (ఐడీఓసీ--కలెక్టరేట్) లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ లోని కలెక్టరేట్ కార్యాలయ వివిధ విభాగాలు,మొదటి అంతస్తులోని ముఖ్య ప్రణాళిక శాఖ,భూసర్వే మరియు కొలతల శాఖ,సమాచార పౌర సంబంధాల శాఖ,ఖజానా శాఖ,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ,జిల్లా పరిశ్రమల కేంద్రం,పౌర సరఫరాల శాఖ,ఈ-డిస్ట్రిక్ట్ విభాగం,జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ,పరిపాలన విభాగ తదితర కార్యాలయాలను సందర్శించి అక్కడి అధికారులు, సిబ్బంది హాజరు,విధుల నిర్వహణపై వివరాలు తెలుసు కున్నారు. కార్యాలయాలలో ప్రజలకు అందిస్తున్న సేవలు,పెండింగ్ ఫైళ్లు,సేవల అమలులో పారదర్శకత,సమయపాలన వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. కార్యాలయాల్లో శుభ్రత,రికార్డుల నిర్వహణ,హాజరు నమోదు పట్ల క్రమశిక్షణ పాటించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎన్. రవి,పరిపాలన అధికారి గౌరీ శంకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పశ్చిమనియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ప్రణాళికలు

## ఎన్నో ఏళ్ల సుదీర్ఘ సమస్యలకు పరిష్కార మార్గాలు

## గాంధీనగర్ శ్మశానవాటిక రోడ్డు నిర్మాణం కోసం భూ కేటాయింపు

## దర్గా రైల్వే గేట్ నుంచి కడిపికొండ వరకు రోడ్డు మార్గం సుగమం

### ఒకే రోజు రూ.9.37 కోట్ల పనులకు శంకుస్థాపన

### పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని



కాజీపేట,వాయిస్ టుడే: వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం నియోజకవర్గంలోని 48,49 డివిజన్ల పరిధిలో సుమారు 9కోట్ల 37లక్షల విలువైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అందులో 7కోట్ల 50లక్షల రూపాయల వ్యయంతో నిట్ నుంచి లోటస్ కాలనీ వరకు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ రహదారి రెండు వైపులా సెంట్రల్ లైటింగ్ వ్యవస్థతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 48వ డివిజన్‌లో 50 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్ల నిర్మాణం,1కోటి 37లక్షల రూపాయలతో లో-లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూ పాషా,హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ఎమ్మెల్యే నాయిని శ్రీకారం చుట్టారు.

అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు. శంకుస్థాపనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న నిట్ రహదారి పనులు ప్రారంభం కావడంతో ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్నారు. గతంలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం ఎవరు పట్టించుకోలేదని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులను సమకూర్చి ప్రత్యేక దృష్టితో ఈ రోజు పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. కాజీపేట దర్గాలో గల గాంధీ నగర్ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా సమస్యగా ఉన్న స్మశాన వాటిక రోడ్డు కోసం దర్గా పీఠాధిపతి కుసురు పాషా ను ఒప్పించి రోడ్డు ఏర్పాటు స్థలాన్ని కేటాయించడం జరిగిందని.. తద్వారా ప్రజలకు రోడ్డు సౌకర్యం మెరుగుపడుతున్నదని అన్నారు. అన్ని డివిజన్లలో అంతర్గత రోడ్లు,సీసీ డ్రైనేజీ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కాజీపేట దర్గా పరిసర ప్రాంతాలు దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ఇప్పుడు ఆ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. దర్గా రైల్వే ట్రాక్ అవతల నివసించే ప్రజల గేట్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. దర్గా రైల్వే గేట్ నుంచి కడిపికొండ వరకు రోడ్డు నిర్మాణ పనులకు ఉన్న ఇబ్బందులను తొలగిస్తూ పనులను సుగమం చేశామన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి ప్రజల్లోనే ఉంటూ ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికలు లేకపోయినా ప్రజా అభివృద్ధినే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేసే మాయమాటలను నమ్మకుండా పనిచేసే వారిని గుర్తించి భవిష్యత్తులో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మానస రాంప్రసాద్,సత్రాజ్ బేగం,మాజీ కార్పొరేటర్ అబూబకర్,సీనియర్ నాయకులు అమర్,కట్ట రఘుపాల్ రెడ్డి,మట్టెడ కుమార్,డివిజన్ అధ్యక్షులు సింగరపు రవి ప్రసాద్,మల్లారెడ్డి తదితరులు,అధికారులు పాల్గొన్నారు.



## గాంధీ విగ్రహాలు కాదు.. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

### విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాలి

### తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ

హైదరాబాద్,మార్చి02: (వాయిస్ టుడే) : గాంధీ విగ్రహాలు కాదు.. సంక్షేమ హాస్టల్స్కు సొంత భవనాలు నిర్మించాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థులతో కలిసి ఆయన లేఖలు వ్రాశారు. అనంతరం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్స్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు బాండ్ పేపర్లు రాయించుకొని హాల్ టికెట్లు ఇచ్చారని అన్నారు. ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను యాజమాన్యాలు వేధిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వేలాధి కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు, మూసీ నది సుందరీకరణ చేపట్టడం కాదు ముందుగా సంక్షేమ హాస్టల్స్కు సొంత భవనాలు నిర్మించి విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఒక్కటి కూడా సంక్షేమ హాస్టళ్లకు స్వంత భవనాలు లేవని, అద్దె భవనాలకు అద్దె చెల్లించకపోవడంతో ఇంటి యాజమానులు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, పరీక్షల సమయంలో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ హాస్టళ్లు నిర్మించాలని, విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని కోరుతూ ఢిల్లీ వరకు వెళ్ళి రాహుల్ గాంధీని కలిసి వివరిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నేతలు నరేష్, మోహన, రాంబాబు, జగన్, అభిలాష్, లక్ష్మణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## చిత్రలేఖన కోర్సులో మైనారిటీ విద్యార్థుల ప్రతిభ

తొర్రూరు, మార్చి2 వాయిస్ టుడే: డైరెక్టర్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన సాంకేతిక విద్యా సర్టిఫికెట్ (డ్రాయింగ్) కోర్సు పరీక్షలో స్థానిక మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పసునూరి వనజ తెలిపారు. ఈ కోర్స్ లో పాఠశాల నుండి 27 మంది పరీక్షకు హాజరు కాగా 27 మంది విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇందులో పదిమంది విద్యార్థులకు ఫస్ట్ డివిజన్, 17 మంది విద్యార్థులు సెకండ్ డివిజన్ సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులు డ్రాయింగ్ కోర్స్ పరీక్షలో ఉత్తీర్ణులు అయ్యేందుకు తోడ్పాటు అందించిన పాఠశాల ఆర్టు ఉపాధ్యాయురాలు చిగురు మాలతీని ప్రిన్సిపల్ అభినందించారు. డ్రాయింగ్ కోర్స్ విద్యార్థులకు ఉపాధి మార్గంగా ఉపయోగపడుతుందని, భవిష్యత్తులో డ్రాయింగ్ టీచర్‌గా మారెందుకు సర్టిఫికెట్ దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చిత్రలేఖనంపై ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు.



## త్రాగు నీటి సమస్య తీర్చేందుకు కృషి

తొర్రూరు, మార్చి2 వాయిస్ టుడే: తండాలో తాగునీటి సమస్య తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు హచ్చు తండా సర్పంచ్ బానోతు బిక్షపతి తెలిపారు. మండలంలోని హచ్చు తండా పంచాయతీ పరిధిలోని లచ్చి తండాలో త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకై సర్పంచ్ బిక్షపతి ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో బోరు ప్లషింగ్ చేయించారు. ఫ్లషింగ్ చేయించడంతో హచ్చు తండాలో త్రాగునీటి సమస్య పరిష్కారమైంది. దీంతో తండావాసులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.... ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పంచాయతీ పరిధిలోని లచ్చు తండాలో మంచినీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముందుంటానని పేర్కొన్నారు. ప్రజలు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోతు రామ్ కోటి, వార్డు సభ్యులు బానోతు వీరన్న నాయక్, బానోతు బాలాజీ నాయక్, గోపాల్, సోమ్లా, సంతోష్, హరి సింగ్ తండావాసులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం 3 మార్చి 2026



## పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలలో పాల్గొనండి

**ఈనెల 29న ప్లాటినం జూబ్లీ వేడుకలు**

**ఎమ్మెల్యే,కలెక్టర్ కు పూర్వ విద్యార్థుల సంఘం ఆహ్వానం**

హనుమకొండ,వాయిస్ టుడే: వరంగల్ మహానగరంలో ప్రఖ్యాతిగాంచిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మార్చి 29న (ఆదివారం) ప్లాటినం జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు ఇ.వి శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లను పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు. చారిత్రక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వరంగల్‌లో చదివి ప్రస్తుతం దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులందరూ ఈ మహోత్సవానికి హాజరవుతున్నారని తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల నూతన భవన నిర్మాణం కొరకు 28 కోట్ల రూపాయలు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కావున మార్చి 29న నిర్వహించనున్న ప్లాటినం జూబ్లీ వేడుకలలో భాగస్వాములు కావాలని స్థానిక శాసనసభ్యులు మరియు కలెక్టర్ లను సంఘం నాయకులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నేతలు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్ రావు, యం.ప్రకాశ్, యం.భిక్షపతి, యం.శ్రీనివాసులు, యం.మల్లారెడ్డి, జి.సురేందర్,డి. సాయిరాజ్, ఏ.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్‌ను కలిసిన మడికొండ జాంబవ సంఘం సభ్యులు

**మహిళా కమ్యూనిటీ హాల్ రోడ్డు స్థలం కబ్జాపై కలెక్టర్‌కు వినతిపత్రం**

**తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం..**

కాజీపేట,వాయిస్ టుడే: కాజీపేట మండలం 46వ డివిజన్ మడికొండ ఎస్సీ కాలనీ మహిళా కమ్యూనిటీ హాల్ ప్రక్కన ఉన్న రోడ్డు స్థలం కబ్జాకు గురి అయిందని ప్రజల కోసం గవర్నమెంట్ ఇచ్చిన రోడ్డును కొన్ని కుటుంబాలు కబ్జా చేయడంపై జాంబవ సంఘం సభ్యులు మరియు కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు వచ్చి పంచనామా చేసి నిర్ధారణ చేసి నోటీసులు ఇచ్చిన తర్వాత అధికారులపై రాజకీయ పలుకుబడితో ఒత్తిడీ తీసుకువస్తూ అభివృద్ధికి అడ్డుపడుతూ,కాలనీ వాసులపై కుల పెద్దలపై అసభ్య పదజాలంతో తిడుతూ, అధికారాన్ని అడ్డుపెట్టుకొని దుర్భాషలాడుతూ బెదిరిస్తున్న విషయమై సోమవారం హనుమకొండ గ్రీవెన్స్ లో జాంబవ సంఘం అధ్యక్షులు వస్కుల ఆనందం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించి సమస్య తీవ్రతను వివరించారు. తక్షణమే ఇట్టి సమస్యను పరిష్కరించవలసిందిగా ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వస్కుల వెంకటస్వామి,వస్కుల శ్రీను, అరూరి రాజు,బొజ్జ శ్రీను, అరూరి తిరుపతి,రాసమల్ల రాజు,అరూరి ప్రభుదాస్,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ పాదరావు జయంతి వేడుకలు

**మాజీ స్పీకర్‌కు నివాళి అర్పించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల, మార్చి 02, (వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆద్వర్యం లో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ పాదరావు చిత్ర పటానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భీమేశ్వర స్వామి దర్శించుకున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే సతీమణి

వేములవాడ, మార్చి 02 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ సతీమణి శ్రీమతి వర్ష స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందించారు.



## ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కరీంనగర్,మార్చి02 (వాయిస్ టుడే):జిల్లాలో కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తనిఖీ చేశారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ వింగ్ కళాశాల,భగత్ నగర్ లోని అల్ఫోర్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను,సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు.విద్యార్థుల హాజరు శాతం,హాల్ టికెట్ల తనిఖీ,బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు.మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## ఘనంగా మాజీ శాసన సభ స్పీకర్ శ్రీపాదరావు జయంతి




కరీంనగర్,మార్చి02(వాయిస్ టుడే):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో గల శ్రీపాదరావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ సహా పలువురు అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## హోలీ పండుగను సురక్షితంగా, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలి

**డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి : జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



రాజన్న సిరిసిల్ల జిల్లా; మార్చి 02 (వాయిస్ టుడే) జిల్లా ప్రజలు హోలీ పండుగను ఆనందభరితంగా, సురక్షిత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ , స్టంట్లు చేయడం, ముగ్గురు లేదా నలుగురు ఒకే వాహనంపై ప్రయాణించడం, బైక్‌లకు సైలెన్సర్ తొలగించి నడపడం వంటి చర్యలు ప్రమాదకరమని,వీటిపై కఠినంగా వ్యవహరిస్తామన్నరు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, హోలీ రోజున మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మహిళలను వేధించడం, గొడవలు సృష్టించడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.హోలీ అనంతరం స్నానాల కోసం చెరువులు, కాల్వలు, అధిక నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలు, లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని, గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, ఇతర మతాల వారిని గౌరవిస్తూ మతసామరస్యంతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు

కరీంనగర్,మార్చి02(వాయిస్ టుడే): జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన చిత్రా మిశ్రా ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కోకన్వీనర్,జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఫెడరేషన్ డైరీని కలెక్టర్ కు అందించారు.జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కోరారు.జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కలెక్టర్ కు వివరించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గాదె కరుణాకర్ రావు,నరేందుల ప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్,నాయకులు సుదర్శన్ రెడ్డి ఉన్నారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే కార్యక్రమం లో 31 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**

రాజన్న సిరిసిల్ల జిల్లా; మార్చి 02 (వాయిస్ టుడే) ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 31 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

**శాఖల వారీగా సమీక్షిస్తా : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్,మార్చి02(వాయిస్ టుడే):ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వెను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి స్థాయిలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తుపై విచారించి సమస్య పరిష్కరించాలనిఆదేశించారు.శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం,పెండింగ్ వంటి అంశాలను సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 345 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,ఆర్డిఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

# సెస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో జాప్యానికి నిరసనగా విధుల బహిష్కరణ

రాజన్న సిరిసిల్ల జిల్లా; మార్చి 02 ( వాయిస్ టుడే) సెస్ లో పనిచేస్తున్న అసిస్టెంట్ హెల్పర్స్, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లో చేస్తున్న జాప్యానికి నిరసనగా 72 గంటలు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే ఈశ్వర్ రావు, నలువాల స్వామి లు పేర్కొన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సెస్ లో పనిచేస్తున్న అసిస్టెంట్ హెల్పర్లు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సెస్ ఎండి కి ఐదుసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని వారు పేర్కొన్నారు. ప్రతి నెల ఇచ్చే ఎఫ్ టి ఏ గత ఎనిమిది మాసాల నుంచి ఆపివేశారని 2025 సెప్టెంబర్ నెలలో ఇవ్వాల్సిన యాన్యువల్ ఇంక్రిమెంట్ ఇవ్వలేదని విధి నిర్వహణ లో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబ సభ్యులను రెగ్యులరైజ్ చేయలేదని సెస్ లో పని చేస్తున్న కార్మికుల కు ఉద్యోగులకు లీవ్ ఎన్కాష్మెంట్ విధానం అమలు చేయడం లేదని వారు పేర్కొన్నారు ఏ హెచ్ లుగా పిలువబడే కార్మికులందరూ ఐటిఐ ఎలక్ట్రికల్ చేసిన




వారేనని టెక్నికల్ గా చూస్తే వారందరూ టెక్నీషియన్స్ నని సెస్ లో మాత్రం అసిస్టెంట్ హెల్పర్లు అని పిలవడం వలన కార్మికుల ఆత్మ గౌరవాన్ని అవమానించడమేనని వారు అన్నారు అసిస్టెంట్ హెల్పర్ అనే పేరు పెట్టి అతి తక్కువ వేతనాలు ఇవ్వడం వంటి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని వివరించారు. సమస్య ల పరిష్కారం లో జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 11 నుంచి ఈ నెల 14 వరకు 72 గంటలు విధులు బహిష్కరిస్తున్నట్లు వారు ప్రకటించారు ఈ 72 గంటల్లో వివిధ రూపాల్లో నిరసనలు కూడా తెలియజేస్తామని ఇప్పటికైనా సెస్ చైర్మన్, సెస్ ఎం డి లు కలిసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తో సంప్రదింపులు చేసి సమస్యలు పరిష్కరించాలని వారు పేర్కొన్నారు సమావేశం లో సెస్ కమిటీ అధ్యక్షులు కర్నాల అనిల్ కుమార్ కార్యదర్శి ఎస్ శ్రీనివాసరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర మల్లేశం కోశాధికారి ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇకపై మరో లెక్క

**ఇళ్ల నిర్మాణాలకు డబ్బులు అడగొద్దు దరఖాస్తుదారులను ఇబ్బంది పెట్టొద్దు**

**అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవు**

**అవినీతికి అర్రులు చాచే వాళ్లకు ఇక్కడ తావు లేదు బదిలీపై వెళ్లొచ్చు**

**రాష్ట్రమంతా టౌన్ ప్లానింగ్ విభాగంలో మార్పులకు కరీంనగర్ స్ఫూర్తిగా నిలిచేలా పనిచేయండి**

**టౌన్ ప్లానింగ్ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ దిశా నిర్దేశం**



కరీంనగర్,మార్చి02(వాయిస్ టుడే): "ఒక్క ఛాన్స్ ఇవ్వండి.కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి.మార్పు చూపిస్తా. అవినీతికి తావు లేకుండా కరీంనగర్ ను అభివృద్ధి చేస్తా." మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఇదే ప్రధాన అస్త్రంగా చేసుకుంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన ప్రచారమిది.బండి సంజయ్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కరీంనగర్ ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీజేపీకి అత్యధిక స్థానాలను అప్పగించి మేయర్ పీఠాన్ని కట్టబెట్టారు.ఈ నేపథ్యంలో బండి సంజయ్ ఇచ్చిన మాటకు కట్టుబడి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రక్షాళనకు నడుం బిగించారు. అందులో భాగంగా కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావులతో కలిసి ఈరోజు ఉదయం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశమయ్యారు. టౌన్ ప్లానింగ్ విభాగం డీసీపీ, ఎసీపీలుసహా సిబ్బంది అంతా హాజరైన ఈ సమావేశంలో "ఇప్పటిదాకా ఒక లెక్క.ఇకపై మరో లెక్క.ఇళ్ల నిర్మాణాలకు అనుమతుల కోసం డబ్బులు అడగొద్దు. బాధితులను ఇబ్బంది పెట్టొద్దు. అవినీతికి తావు లేకుండా ఇంటి అనుమతుల కోసం వచ్చే ప్రజలకు సులువుగా అనుమతి ఇచ్చేలా చేయాల్సిందే.బ్రోకర్ల ద్వారా ఏజెన్సీలను పెట్టుకుని ప్రజలను వేధిస్తూ లంచాలు తీసుకుని అనుమతి ఇవ్వాలనుకుంటే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదు.అలాంటి వాళ్లు ఎవరైనా ఉంటే వెంటనే బదిలీపై వెళ్లవచ్చు.నిజాయితీగా రూల్స్ ప్రకారం పనిచేసే వాళ్లపై మా రాజకీయ ఒత్తిళ్లు ఉండవు.వాళ్లపై ఈగ కూడా వాలనివ్వను.కంటికి రెప్పలా కాపాడుకుంటా."అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ మిమ్ముల్ని బెదిరించడానికో, భయపెట్టడానికో పిలవలేదు.పూర్తి పారదర్శకతో పనిచేయాలి. మీరు నిజాయితీగా, నిబంధనల ప్రకారం పనిచేస్తూ ఇంటి పర్మిషన్ల కోసం మీ వద్దకు వచ్చే ప్రజలకు సులువుగా అనుమతి ఇచ్చే విషయంలో మీకు పూర్తిగా స్వేచ్ఛనిస్తున్నా. మీరు తప్పు చేస్తే భగవంతుడు కూడా మిమ్ముల్ని కాపాడలేరు. మీపై రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా పట్టించుకోవద్దు.మా బీజేపీ కార్పొరేటర్ల నుండి ఒత్తిళ్లు రాకుండా నేను చూసుకుంటా. మీరు మాత్రం నిజాయితీగా ఉంటూ నిబంధనల ప్రకారం పనిచేయాల్సిందే.అట్లా చేస్తే మీపై ఈగను కూడా వాలనివ్వను. మిమ్ముల్ని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యతను పూర్తిగా నేనే తీసుకుంటా.రూల్స్ కు భిన్నంగా అధికార పార్టీతో అంటకాగుతూ అవినీతికి పాల్పడుతూ ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం నష్టపోయేది మీరే.ఇకపై మీ దగ్గరకు వచ్చే ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు. కసరుకోవద్దు.చిరునవ్వుతో పలకరించండి.వారికి నిబంధనలను వివరించి అందుకు అనుగుణంగా అనుమతి కోసం దరఖాస్తు చేసుకునేలా సహకరించండి.అనుమతి ఇవ్వండి. టౌన్ ప్లానింగ్ అంటేనే కరప్షన్ అనే భావన ప్రజల్లో పేరుకుపోయింది. ఇప్పటిదాకా ఒక లెక్క.ఇకపై మరో లెక్క.టౌన్ ప్లానింగ్ లో కరప్షన్ పై మీడియాలో వార్తలు వస్తే వెంటనే స్పందించాలి.తగిన చర్యలు తీసుకోవాలి.ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే సులువుగా అనుమతి ఇవ్వాలే తప్ప రూల్స్ పేరుతో రకరకాల కొర్రీలు పెట్టి ప్రజలను ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిప్పించుకోవచ్చు.బ్రోకర్లతో, ఏజెన్సీలతో పని లేకుండా వాళ్లకు పైసలిచ్చుకునే పని లేకుండా ఈజీగా ఇంటి నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలి.అందుకోసం మున్సిపల్ ఆఫీసుకు వచ్చే ప్రజల కోసం "హెల్ప్ డెస్క్"తరహా టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక పేరుతో డెస్క్ ను ఏర్పాటు చేయాలి.కరీంనగర్ మున్సిపల్ పాలక వర్గం మారింది. నెలరోజుల్లో కచ్చితంగా మార్పు కన్పించాలి.కొత్త పాలకవర్గం మార్క్ చూపాల్సిందే.కొంత మంది అధికారులు సొంతంగా బ్రోకర్లను, ఏజెన్సీలను ఏర్పాటు చేసుకుని వాళ్ల ద్వారా పనులు చేయిస్తూ పైసలు దండుకుంటున్నారు.ఇకపై అట్లా ఉండటానికి వీల్లేదు.అవినీతితో సంపాదించిన పాపపు సొమ్ము ఎక్కువ కాలం ఉండదు.మీ కుటుంబానికి ఆ సొమ్ము మంచిది కూడా కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.ఎవరైనా ఇంకా అవినీతిని కొనసాగిస్తామనుకుంటే మాత్రం కరీంనగర్ లో ఉండటానికి వీల్లేదు.బదిలీపై వెళ్లొచ్చు.వాళ్లకు నేను సహకరించి బదిలీ చేయిస్తా.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏ విభాగంలో ఏ అధికారి ఏ విధంగా పనిచేస్తున్నారు?అవినీతికి పాల్పడుతున్నారా? అధికార పార్టీతో అంటకాగుతున్నారా? అనే విషయాలన్నీ నాకు తెలుసు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న నాకు ప్రత్యేకంగా ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఉంటుంది. మున్సిపల్ అధికారులపై నిఘా ఉంటుంది.మీరేం చేస్తున్నారో పక్కా సమాచారం వస్తుంది.గతంలో మీరు ఏం చేశారో నాకు అనవసరం. ఇకపై మాత్రం అవినీతికి దూరంగా ఉండాలి. పనుల కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా అనుమతి ఇవ్వాలి.సహకరించాలి. అనుమతి లేకుండా అనధికారికంగా ఇండ్లు, కమర్షియల్ భవనాలు నిర్మిస్తుంటే ఆరంభంలోనే వాటిని ఆపాలి,నోటీసులివ్వాలి.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం ఎన్ని నిర్మాణాలు అక్రమంగా,అనధికారికంగా కొనసాగుతున్నాయో గుర్తించి వాటన్నింటినీ వారం రోజుల్లోపు నోటీసులివ్వండి.నోటీసులకు సమాధానం ఇవ్వకపోయినా,అక్రమ నిర్మాణాలను కొనసాగించినా కొరడా ఝుళిపించండి.డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సహాయంతో వాటిని కూల్చివేయండి. ప్రభుత్వ స్థలాలను పూర్తిగా కాపాడాలి.గతంలో కరీంనగర్ లో ఇంటి ముందు ఇసుక,కంకర కన్పిస్తే ఒకవైపు కార్పొరేటర్లు,ఇంకోవైపు టౌన్ ప్లానింగ్ అధికారులు వాలిపోయి బెదిరించి వసూళ్లు చేసే వాళ్లు. అలాంటి కార్పొరేటర్లను ప్రజలు తిరస్కరించారు.మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన వాళ్లలో 46 మంది కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లే ఉన్నారు. ముఖ్యంగా బీజేపీ కార్పొరేటర్లు అలాంటి వాటి జోలికి పోరు.ఇతర పార్టీల కార్పొరేటర్లు ఎవరైనా వాటికి అలవాటు పడితే రూల్స్ ప్రకారం వ్యవహరించండి.ఇకపై అలాంటి వాటికి తావు లేకుండా ఉండటం కోసం మూడు రోజుల్లోగాకార్పొరేటర్లు, టౌన్ ప్లానింగ్,రెవిన్యూ,శానిటేషన్ విభాగాల అధికారులతో "అవగాహన సదస్సు"ను ఏర్పాటు చేయండి.మళ్లీ చెబుతున్నా.మా నుండి మీపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు ఉండవు. స్వేచ్ఛగా పనిచేసుకోవచ్చు.నెలరోజుల్లో మున్సిపల్ ఆఫీసులో మార్పు రావాలి.కరీంనగర్ లో ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే చాలా సులువుగా అనుమతి వస్తుందనే నమ్మకం ప్రజలకు రావాలి. ఆచరణలో చూపాలి. కరీంనగర్ స్ఫూర్తితో రాష్ట్రమంతటా టౌన్ ప్లానింగ్ విభాగంలో మార్పులకు నాంది పలకాలి.ఆ విధంగా మీరు పనిచేసి చూపండి.కరీంనగర్ కు ఐకానిక్ గా ఉండే ప్రాజెక్టులు ఏమైనా ఉంటే చెప్పండి.వాటి అమలు కోసం,నిధుల కోసం నేను ప్రయత్నిస్తా. పెద్ద ఎత్తున సీఎస్ఆర్ ఫండ్స్ తీసుకొస్తా.అతి త్వరలోనే "అటల్ క్యాంటీన్" లను ఏర్పాటు చేసి ఆసుపత్రులు,మార్కెట్ కూడళ్లలో పేదలకు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని కడుపు నిండా పెట్టేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## వేములవాడ మున్సిపల్ చైర్మన్ చెరో రేండున్నర ఏళ్ళ పదవీకాలంపై మీరు ప్రజలకు స్పష్టత ఇవ్వాలి

**విపక్ష కౌన్సిలర్ల ఫైర్..**

**ఫిబ్రవరి నెల సమావేశం ఎందుకు పెట్టలేదు?**

**మీడియా ప్రచారానికే పరిమితమైన అభివృద్ధి..**

**వార్డు ప్రజల సమస్యలు మీకు పట్టవా?**



వేములవాడ; మార్చి 02 (వాయిస్ టుడే) వేములవాడ మున్సిపల్ పాలకవర్గం తీరుపై స్థానిక బిఆర్ఎస్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు తమను అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో గెలిపిస్తే, ప్రస్తుత పాలకవర్గం ఆ నమ్మకాన్ని వమ్ము చేస్తోందని వారు విమర్శించారు. ఫిబ్రవరి నెల ముగిసిన మున్సిపల్ సమావేశం ఎందుకు నిర్వహించడం లేదని, అసలు పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి ఒక్క సమావేశం కూడా ఎందుకు పెట్టలేదని నిలదీశారు. వార్డుల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే, వాటిని చర్చించి పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ?కేవలం మీడియాలో ప్రచారం చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ, పట్టణ అభివృద్ధిపై లేదని వారు ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ పదవీకాలం విషయంలో 'చెరో రెండున్నర ఏళ్లు' అనే ప్రచారంపై ప్రజలకు వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల విషయంలో వెనుకడుగు వేస్తున్న పాలకవర్గం ప్రజలకు సమాధానం చెప్పాలని హెచ్చరించారు. ?ఈ సమావేశంలో కౌన్సిలర్లు రామతీర్థపు మాధవి రాజు, వాసాల లావణ్య, సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మారం కుమార్, కొండ కనుకయ్య, సలీమ్, కందుల క్రాంతి కుమార్, జోగిని శంకర్, గూడూరు మధు, నిమ్మశెట్టి రాజు, రేగుల రాజేశం, పబ్బ మహేష్, మంత సందీప్, మామిండ్ల కనకయ్య, గోసుకుల నరసయ్య, లింగంపల్లి శ్రీనివాస్, గోపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలకు ప్రోత్సాహం లేదు!

**మోదీ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి ఏటా పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్**

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి**

మానకొండూర్,మార్చి 02(వాయిస్ టుడే):కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రీడలకు ప్రోత్సాహం లేకుండా పోయిందని , మోడీ ప్రభుత్వం క్రీడాకారులను , క్రీడలను ప్రోత్సహించడానికి ప్రతి ఏటా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి అన్నారు.ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవం క్రీడా పోటీల్లో బాగా మానకొండూర్ నియోజకవర్గ స్థాయిలో మానకొండూర్ జడ్పి పాఠశాలలో క్రీడలను నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ మండలాల నుండి క్రీడాకారులను గుర్రాల వెంకటరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డితో కలిసి పోటీలను ప్రారంభించారు.వాలీ బాల్,కబడ్డీ,ఖోఖో తో పాటుగా అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించారు. క్రీడల్లో ప్రతిభా పాటవాలను చూపించిన వారికి విద్యా రంగాల్లో రిజర్వేషన్ లభిస్తుందని పేర్కొన్నారు. క్రీడలతో దేహ దారుడ్యం పెరిగుతుందని అన్నారు.పాఠశాల స్థాయి నుండే క్రీడల పై శ్రద్ధ చూపించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు.క్రీడలను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.దేశ స్థాయిలో ప్రతీ నియోజకవర్గ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు ఇటువంటి క్రీడలను నిర్వహించేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ నేత్రుత్వం లో ఎంపీలు ముందుకు కొనసాగుతున్నారని,ఆ దిశలోనే స్థానిక ఎంపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారం తో ఈ క్రీడలను నిర్వహించినట్లు పేర్కొన్నారు.క్రీడాల నిర్వహణ పై జిల్లా సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ పర్యవేక్షణ చేశారు.ఇట్టి క్రీడలకు అంపైర్ లు గా సంపత్, అనిల్, శ్రీధర్, వెంకటేష్ అరవింద్ లువ్యవహారించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, కేశవపట్నం అధ్యక్షులు ఎనుగుల అనిల్,తిమ్మాపూర్ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,గన్నేరువరం అధ్యక్షులు తిప్పర్తి నికేష్,జిల్లా నాయకులు భాషబోయిన ప్రదీప్, దూలం కిరణ్,బోనాల మోహన్,గడ్డం అరుణ్,గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, అశ్విన్,ఉషాకోయిల రమేష్,అరెల్లి శ్రీహరి,శీలం కుమార్ యాదవ్,వీరగోని రాజు,రేగూరి సుగుణాకర్,మాదాసు కుమార్,రాచమల్ల శ్రీనివాస్,సాయిలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీతో కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుటుంబ సభ్యులు

కరీంనగర్,మార్చి 02 (వాయిస్ టుడే):సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ లో గత పది రోజులుగా కొనసాగుతున్న ఏపీ,తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల శిక్షణ శిబిరాలకు సంబంధించి జరిగిన ముగింపు సమావేశానికి లోక్ సభ ప్రతిపక్ష నేత,జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ హాజరయ్యారు.గ్రామస్థాయి నుండి ప్రణాళిక బద్ధంగా పార్టీ బలోపేతం, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై డిసిసి అధ్యక్షులకు ఈ శిబిరంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.నేటి చివరి రోజు ముగింపు సమావేశంలో జిల్లా నేతల కుటుంబ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో భాగంగా రాహుల్ గాంధీ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుటుంబ సభ్యులతో కలిసి ఫోటో దిగడంతో పాటు మేడిపల్లి సత్యం కూతురు కుమారునితో ముచ్చటించారు.






## ఐక్యతతో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్దాం

**జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్ ఇండియా, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజేష్**

కోనరావుపేట, మార్చి 2 ( వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో గల గుడ్ న్యూస్ బాప్టిస్ట్ చర్చ్ లో కోనరావుపేట మండలం పాస్టర్ అసోసియేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీవన్ ఇండియా, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజేష్, హాజరై మాట్లాడుతూ నూతన కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న పాస్టర్లు అందరిని కలుపుకొని ముందుకు వెళ్దామని అన్నారు, జిల్లాలో ఉన్న అన్ని మండలాలలో నూతన కమిటీ పర్యటిస్తుందని ప్రతి ఒక్క పాస్టర్ను ఆధ్యాత్మికంగా ప్రోత్సహించి సంఘాల అభివృద్ధికి సహకరించడానికి ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని అన్నారు, మండలానికి వచ్చిన జిల్లా కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండలంలోని అన్ని గ్రామాల పాస్టర్లు, జిల్లా కమిటీ... ట్రెజరర్ ప్రభుదాస్, జాయింట్ సెక్రెటరీ జోసెఫ్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ అహరోను, జిల్లా మీడియా కన్వీనర్ కులేరి కిషోర్ కుమార్, మండల అసోసియేషన్ అధ్యక్షుడు జోసెఫ్, సీనియర్ పాస్టర్లు పౌల్ , విద్యానందం, ఏసురత్నం, అనిల్, మోషే, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి భరోసా

**రూ. 5 లక్షల చెక్కు పంపిణీ చేసిన సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి**

కోనరావుపేట (నిమ్మపల్లి), వాయిస్ టుడే: నిమ్మపల్లి గ్రామంలో విద్యుత్ షాక్కు గురై దురదృష్టవశాత్తు మృతి చెందిన అనుమల మహేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం మరియు సెస్ (జజుూా) యాజమాన్యం ఆదుకుంది. సోమవారం బాధిత కుటుంబానికి సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి గారు రూ. 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సెస్ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం నుండి వచ్చే ఇతర ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## క్రీడాకారుల ప్రతిభను గుర్తించడానికి పీఎం సంసద్ ఖేల్ మహోత్సవం ఎంతో దోహదం

**క్రీడాకారులను ప్రోత్సహించడానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది**

**క్రీడల ప్రారంభోత్సవ సందర్భంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు**

కరీంనగర్,మార్చి02(వాయిస్ టుడే): క్రీడాకారుల ప్రతిభను గుర్తించడానికి, చాటి చెప్పడానికి ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడానికి కట్టుబడి పనిచేస్తుందని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు అన్నారు.ప్రధానమంత్రి సంసద్ కేల్ మహోత్సవంలో భాగంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ క్రీడా పోటీలు స్థానిక అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.క్రీడా మహోత్సవ కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్, అసెంబ్లీ అసెంబ్లీ కమిటీ సభ్యులు తణుకు సాయి కృష్ణ,కడార్ల విమల్, జాడి బాల్ రెడ్డి,నాంపల్లి శ్రీనివాస్, నక్క ప్రమోద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడా పోటీకు డిప్యూటీ మేయర్ సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కబడ్డీ, కోకో,వాలీబాల్ అథ్లెటిక్స్ క్రీడల పోటీ నిర్వహించడం జరిగింది.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ లు భూపతి రవీందర్,సొగాని కొమురయ్య, చొప్పరి జయశ్రీ,బండ రమణారెడ్డి, సోమిడి వేణు,ఏపీపీ చంద్ర,మాసం గణేష్,నాంపల్లి రేణుక శ్రీనివాస్, పొన్నం లక్ష్మీ మొండయ్య,,కొంపెల్లి శ్వేతా రమన్,గొట్టేముక్కల ఉమారాణి వెంకట రమణ,గుగ్గిళ్ళపు మంజుల రమేష్,కొలిపాక రమ్యశ్రీ శ్రీనివాస్,అర్బన్ బ్యాంకు డైరెక్టర్ వరాల జ్యోతి,అసెంబ్లీ కార్యకర్తలు కటకం లోకేష్,గుంజేటి శివకుమార్, రమణారెడ్డి,పురం హరి,అడిచర్ల రాజు,సునీత,తేజస్వి,అశ్విని, వినీత్, రమేష్,సూర్య,సాయినాథ్,శ్రవణ్, నవీన్,శ్రీరాములు,అఖిల్,అక్షయ్, చిట్టిబాబు పైడ రవి,నాంపల్లి రమేష్, పాల్గొన్నారు.క్రీడాకారుల కోసం వన్ ఆస్పత్రి నుండి వచ్చిన వైద్య సిబ్బంది,యుపిఎస్ కట్టరాంపూర్ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం.




## రాహుల్ గాంధీనీ కలిసిన వైద్యుల అంజన్ కుమార్ కుటుంబ సభ్యులు

కరీంనగర్,మార్చి02(వాయిస్ టుడే): తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ తరగతులు వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్ లో పది రోజులపాటు జరిగిన ట్రైనింగ్ క్యాంప్ ముగింపు సందర్భంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల కుటుంబ సమేతంగా రాహుల్ గాంధీ పరిచయ వేదిక కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ కుటుంబ సభ్యులు కలిశారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం 3 మార్చి 2026



## రుద్రంగికి కాళేశ్వరం జలాలు వెంటనే విడుదల చేయాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు;**

**ఫిబ్రవరి దాటినా రాని నీళ్లు.. పెరిగిన కరెంట్ కోతలు:**

**రుద్రంగి పంప్ హౌస్ వద్ద నిరసన;**

వేములవాడ; మార్చి 02 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధి లోని రుద్రంగి మండలం లో సాగు నీటి కొరత తో పంట పొలాలు ఎండిపోతుండటం తో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండిన వరి పంటలను సోమవారం బిఆర్ఎస్ నాయకుల తో కలిసి రైతులు పరిశీలించారు. ఈ సందర్భం గా బాధితుడు, రైతు మల్యాల లింగయ్య మాట్లాడుతూ, తనకున్న రెండు ఎకరాల వరి పంట నీరు లేక ఎండిపోయిందని, సాగునీటి కోసం నాలుగు బోర్లు వేసినా భూగర్భ జలాలు అడుగంటడంతో చుక్క నీరు పడలేదని కన్నీటి పర్యంతమయ్యారు. వెంటనే కాళేశ్వరం నీళ్లు విడుదల చేసి తమ పంటలను కాపాడాలని వేడుకున్నారు. ?అనంతరం రుద్రంగి పంప్ హౌస్ కాలువ ను పరిశీలించిన సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు నీటి కరువు మొదలైందని విమర్శించారు. గత బిఆరెస్ ప్రభుత్వ హయాం లో ఎండాకాలం లో కూడా నాగరం చెరువు, అచ్చుయ్య కుంట, బతుకమ్మ కుంట, సురమ్మ చెరువులు మత్తడ్లు దూకాయని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఫిబ్రవరిలో నీళ్లు ఇస్తామని హామీ ఇచ్చినా, మార్చి నెల వచ్చినా చుక్క నీరు రాలేదని మండిపడ్డారు. ?నీటి కొరతకు తోడు కరెంట్ కోతలు కూడా ఎక్కువయ్యాయని, పొట్టదశలో ఉన్న వరి పైరు నీరు లేక కళ్లముందే ఎండిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కాళేశ్వరం జలాలను విడుదల చేయాలని, లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ; మార్చి 02 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయ మైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం లో సోమవారం ఉదయం నుంచే వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామివారికి కోడె మొక్కులు సమర్పించి, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. నిత్యకళ్యాణం, చండీ హోమం, లింగార్చన, కుంకుమ పూజ వంటి వివిధ ప్రత్యేక పూజల్లో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేశారు. తాగునీరు, దర్శన ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ వంటి విషయాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టారు. పోలీసుల సహకారంతో భద్రతా ఏర్పాట్లు కూడా కట్టుదిట్టంగా అమలు చేశారు.



## కుంటాల మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ప్రతినిధి( వాయిస్ టుడే )మార్చ్ 02: కుంటాల మండలంలోని కల్లూరు, అందాకుర్, పెంచికల్ పాడ్, విట్టాపూర్, వెంకూర్ గ్రామాల్లో మహిళా సమాఖ్య సంఘ భవనాల నిర్మాణానికి పవార్ రామారావు పటేల్ భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సాధికారతకు మహిళా సమాఖ్య సంఘ భవనాలు కీలకంగా నిలుస్తాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మహిళల ఆర్థిక-సామాజిక పురోగతికి అవసరమైన మౌలిక వసతులను అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులుగ్రామస్థులు పాల్గొన్నారు.




## ఈనెల మూడున అడెల్లి ఆలయం మూసివేత

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) మార్చ్ 02: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల్ అడెల్లి పోచమ్మ టెంపుల్ ఈనెల మూడున మంగళవారం కేతు గస పాక్షిక చంద్రగ్రహణం కారణంగా సారంగాపూర్ మండల్ పోచమ్మ శ్రీ మహా పోచమ్మ అమ్మవారు ఆలయం మూసివేసినట్లు ఈవో భూమయ్య తెలిపారు ఉదయం 6 గంటలకు అభిషేకం అలంకరణ హారతి నివేదన అనంతరం ఏడు గంటల వరకు మాత్రమే భక్తులు దర్శనం లభిస్తుంది. మార్చి 4న బుధవారం ఉదయం 6 గంటలకు గణపతి గౌరీ పూజ ఆలయ సంప్రోక్షణ అనంతరం దర్శనాలు గుణ ప్రారంభమవుతాయని భక్తులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

# ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత

### ప్రజావాణిలో 56 అర్జీలు స్వీకరణ
### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ఆర్డి మాధురి, ఆర్.పాండు, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమహారతి అర్జీదారుల సమస్యలను నేరుగా విన్నారు. ప్రజావాణిలో భూ సమస్యలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, వ్యవసాయ, విద్య, వైద్య ఆరోగ్య, డీడబ్ల్యుఓ, డీసీఎస్వో, పశుసంవర్ధక శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా అందినట్లు అధికారులు తెలిపారు. అందిన ప్రతి అర్జీని సవివరంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా మొత్తం 56 అర్జీలు అందినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి అనేది ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముఖ్యమైన వేదిక అని, అర్జీదారులకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, ప్రజలు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కలెక్టర్‌కి టిజివిపి వినతిపత్రం

**రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ మరియు**
**ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) మార్చ్ 02 : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అండ్ జూనియర్ కాలేజ్ బాలికలు నిర్మల్ సోఫీ నగర్ పాఠశాలలో కాంట్రాక్టు ఉద్యోగ నియామకాలలో విచారణ కోరుతూ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అండ్ జూనియర్ కాలేజ్ బాలికలు నిర్మల్ సోఫీ నగర్ పాఠశాలలో సోషల్ PGT గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి చీ మేరీ మార్గరెట్ తమ భర్త సురేష్ గారిని కంప్యూటర్ ఆపరేటర్ కాంటాక్ట్ ఉద్యోగిగా నియమించినట్లు తెలిసింది ఈ నియామకం ప్రభుత్వ నిబంధనలు. నియామక విధానాలు. పారదర్శకత ను పాటించకుండా జరిగినట్లు సమాచారం. ఇది ముమ్మాటికి అధికార దుర్వినియోగమే ఇట్టి సదరు విషయమై ప్రిన్సిపాల్ గారిని సంప్రదించగా దురుసుగా ఏజెన్సీకి వెళ్లి అడగండి అని హాస్యాస్పదంగా మాట్లాడారు. ఈ నియామకంలో సదరు వ్యక్తి అందులో పనిచేయువారి భర్త అని తెలిసి కూడా ప్రిన్సిపాల్ విధుల్లోకి తీసుకోవడం జరిగింది ఇందుకు సహకరించిన ప్రిన్సిపల్ గారి పైన తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని. నియామకం చేపట్టిన ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉన్న ఏజెన్సీని రద్దు చేయాలని. కంప్యూటర్ ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్న శ్రీ సురేష్ ఉమ్మడి జిల్లా కు చెందినవారు కాకపోవడం చాలా పెద్ద తీవ్ర పరిణామంగా పరిగణించగలరు. కావున తమరు తక్షణమే ఆ ఉద్యోగి విధుల నుండి తీసివేసి ఉమ్మడి జిల్లాకు చెందిన నిరుద్యోగ మహిళలకు కేటాయించాలని. అన్ని జరుగుతున్న చోద్యం చూస్తున్న ప్రిన్సిపల్ గారిని తక్షణమే సస్పెండ్ చేయాలని. చట్ట విరుద్ధంగా పనిచేస్తున్న ఏజెన్సీని మీ ద్వారా రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విన్నవిస్తున్నాం.



## కొమురం భీం కాలనీలో మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభ

**తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య నాయకుల పిలుపు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) మార్చ్ 02: అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం పురస్కరించుకుని మార్చి 8, 2026న మావల మండలం కొమురం భీం కాలనీలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర, జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం నిర్మల్‌లో ఆదివాసి సంఘం నాయకులతో కలిసి సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య మాట్లాడుతూ, మహిళలకు పూర్తిస్థాయిలో స్వేచ్ఛ, సమానత్వం మరియు స్వయం పరిపాలన హక్కులు కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అయితే నేటికీ మహిళలపై అణచివేత, వరకట్న హత్యలు, భ్రూణ హత్యలు మరియు గృహహింస వంటి ఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉండటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా గళమెత్తడానికి మరియు మహిళా సాధికారతను చాటిచెప్పడానికి ఏర్పాటు చేసిన ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, బుద్ధిజీవులు, కార్మిక కర్షక వర్గాలు మరియు ఆదివాసీలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి తుడసం గోవర్ధన్, జిల్లా సంయుక్త కార్యదర్శి సురపు సాయన్న, జిల్లా నాయకులు మంద మల్లేష్, లింగన్న, పోతురాజు శ్రీనివాస్, భీమేష్, రామకృష్ణ మరియు పెద్ద సంఖ్యలో ఆదివాసి మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు విన్న కలెక్టర్ అధికారులకు ఆదేశాలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే)మార్చి 02 : నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. వారి సమస్యలను సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్ వెంకటేశ్వర్లు ఆర్డిఓ రత్న కళ్యాణి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 02: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా సోమవారం ఖానాపూర్ పట్టణంలోని పలు ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ లు ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఫ్లయింగ్ స్కాడ్ సభ్యులు రవీందర్ మాట్లాడుతూ పరీక్షలను సిబ్బంది పారదర్శంగా నిర్వహించాలని సూచించారు పరీక్షలను కట్టుదిడ్డంగా నిర్వహించేందుకు తనిఖీలు చేపట్టినట్లు వారు తెలిపారు.



## చింపాంజీ వేషధారణలో కోతులను తరిమించుట

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే ) మార్చ్ 02: నిర్మల్ జిల్లా కడం మండలం లోని పాండ్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో కోతుల బెడదా రోజు రోజుకు ఎక్కువ మితిమిరడంతో ప్రతి రోజు కోతులు చిన్న పెద్ద తేడా లేకుండా కర్వడము ఇండ్లలో వస్తువులను చిందర వందర పారేయడము పెంకులను పేకలించడము నానా ఇబ్బందులు సృష్టించడముతో పాండ్వాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఆడే విజయ -ఉత్తర్ గారు,ఉపసర్పంచ్ శ్రీ గొర్రె మద్దుకర్,పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులతో కలిసి గ్రామములో చింపాంజీ వేసధారణ తో కోతులను తరిమించడం చేస్తున్నారని వారు తెలిపారు.



## ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కలెక్టర్‌కు వినతి పత్రం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) మార్చ్ 02: నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరుతూ కలెక్టర్ అభిలాష అభినవ్ కు బంగాల్పేట్ వార్డ్ కౌన్సిలర్ పెండెం శ్రీనివాస్ సోమవారం వినతి పత్రం అందజేశారు పట్టణంలోని బంగాల్పేట్ కాలనీలో ప్రభుత్వ భూములు అక్రమాలకు గురయ్యాయని వాటిపై వెంటనే విచారణ జరిపి ఆక్రమించిన వారిపై తీసుకోవాలని కోరారు.



## చిట్టి తల్లిని ఆశీర్వదించిన ఏడవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చల్లగుండ్ల సుజాత

పాల్వంచ మార్చు 2 (వాయిస్ టుడే ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ జయమ్మకానికి చెందిన నిరుపేద కుటుంబం పేర్ల సారయ్య రాజేశ్వరి దంపతులకు ఈరోజు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి నందు జన్మనిచ్చారని విషయం తెలుసుకున్న 7 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చల్లగుండ్ల సుజాత పాలు పండ్లు అందజేశారు, అనంతరం పుట్టిన బిడ్డ ఎత్తుకొని ఆశీర్వదించి తల్లి బిడ్డల ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ప్రసవం తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కుటుంబానికి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓలపల్లి రాంబాబు, యువజన కాంగ్రెస్ నాయకులు, తరుణ్, సతీష్, పాల్గొన్నారు.



# బాజా సే ఇండియా ఉద్యోగ అవకాశాల్లో పాల్గొన్న విద్యార్థులు

నర్సాపూర్ (వాయిస్ టుడే) : నర్సాపూర్ మున్సిపల్ పట్టణ సమీపంలోని బి.వి.ఆర్.ఐ.టి ఇనిస్ట్యూట్ ఆఫ్ కళాశాల ఎం భాజా సే ఇండియా 2026 పోటీలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 3, 2026 వరకు బివి రాజు ఇన్స్టిట్యూట్ టెక్నాలజీ ప్రాంగణంలో విజయవంతంగా సాగాయి.ఎం భాజా సే ఇండియా ఐదవ రోజు అత్యంత ఆసక్తిగా ఎదురుచూసిన హెచ్ ఆర్ మీట్ కార్యక్రమంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమలతో విద్యార్థుల అనుసంధా నం మరింత బలపడింది.దేశవ్యాప్తంగా వచ్చిన ప్రతిభా వంతులైన యువ ఇంజనీర్లతో నేరుగా మమేకమయ్యేందుకు ప్రముఖ సంస్థలు అయిన జెకె టైర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ టీవీఎస్ మోటార్స్ కంపెనీ వార్క్ నియామక ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ ప్రక్రియలో భాగంగా ఎం భాజాలోపాల్గొన్న ప్రతి విద్యార్థి సమగ్ర పరీక్షకు హాజరయ్యారు.ఈ పరీక్షలో సాంకేతిక పునాది అంశాలతో పాటు సైకోమెట్రిక్ ఆప్టిట్యూడ్ ఆధారిత ప్రశ్నలు ఉండి, విద్యార్థుల ఇంజనీరింగ్ నైపుణ్యాలతో పాటు వృత్తిపరమైన సిద్ధతను కూడా అంచనా వేయబడింది. బాట్లో సాధించిన ప్రతిభ ఆధారంగా సంస్థలు అభ్య ర్థులను షార్ట్‌లిస్ట్ చేసి,ఆన్‌లైన్ అంచనాలు,గ్రూప్ డిస్కషన్లు, సాంకేతిక ఇంటర్వ్యూలు హెచ్‌ఆర్ ఇంటర్వ్యూల వంటి పద్ధతిశీల నియామక దశలకు ఆహ్వా నించాయి.హెచ్‌ఆర్ మీట్ ద్వారా పరిశ్రమలకు ఇప్పటికే పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధమైన ప్రతిభా వంతులైన అభ్యర్థుల సమూహం లభించింది. ఫలితంగా విద్యార్థులు ఉద్యోగావకాశాల కోసం మాత్రమే కాకుండా, నేరుగా పరిశ్రమలో స్థానం సంపాదించే అవకాశాన్ని పొందుతున్నారు బజాజ్ సే ఇండియా విద్యార్థుల ఉపాధి అవకాశాలను గణనీయంగా పెంచుతూ, ప్రముఖ ఆటోమోటివ్ తయారీ సంస్థల్లో ప్రభావవంతమైన బాధ్యతలను చేపట్టే దిశగా పైనా చెప్పిన కంపెనీలు బాజా సే ఇండియా లో పాల్గొన్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని బాజా సే ఇండియా జాయింట్ కన్వీనర్ డాక్టర్ మురళీకృష్ణ తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే డాక్టర్ కెసి వోరా.బాజా సే భారతదేశ సలహాదారులు. కాంతారావు.సురేష్ కుమార్. డాక్టర్ మల్లికార్జున్. వివిధ రాష్ట్రాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఏరియాలోని ఎన్ సి డబ్ల్యూ ఏఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులు అందజేసిన ఏరియా జనరల్ మేనేజర్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 2: సోమవారంన కొత్తగూడెం ఏరియాలోని ఎం సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు 01.03.2026 నాటికి అర్హత కలిగిన వారికి కేడర్ స్కీమ్/ టైం రేటెడ్ ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం 21 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారు వారిని ఈరోజు జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి/ సెప్టెంబర్ నెలలో కేడర్ స్కీం ప్రమోషన్లు అందజేస్తామని అందులో భాగంగా సోమవారం అర్హత కలిగిన ఉద్యోగులకు ఉత్తర్వులు అందిస్తున్నమని, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధుల యందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని, వారికి కేటాయించిన విధులను రక్షణతో చేసి కంపెనీ పురోభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఈరోజు ఉత్తర్వులు అందుకునే ఉద్యోగులందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎజిఎం(ఫైనాన్స్) ఈ. భీభాత్స, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు ఇతర విభాగాల అధిపతులు, ఆఫీస్ సిబ్బంది, ఉత్తర్వులు తీసుకొనుటకు వచ్చిన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.



## మున్సిపల్ కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

మక్తల్ మార్చి 02 వాయిస్ టుడే ప్రతినిధి: తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రి. నెం -ఎ -96 (ఖజ× అనుబంధ) మక్తల్ కమిటీ ఆధ్వర్యంలో రెండు నెలల పెండింగ్ వేతనాలు మరియు నాలుగు నెలల పిఎఫ్ పెండింగ్ వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రగతిల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొలిమిరాములు అధ్యక్షత వహించగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ హాజరై ప్రసంగిస్తూ కార్మికులకు ప్రతి నెల ఒకటో తారీకు జీతాలు చెల్లించాలని జీవో ఉన్నప్పటికిని జీతాలు చెల్లించకుండా అలసత్వం చేయడం చట్ట విరుద్ధమని అన్నారు స్థానిక మున్సిపల్ కమిషనర్ చట్టాన్ని అమలు చేయకుండా దాటవేత ధోరణి ఏంటని ప్రశ్నించారు. రెండు నెలల జీతాలు పెండింగ్ ఉండడం కారణంగా కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారన్నారు. వైద్య ఖర్చులు, ఇంటి రెంట్లు, కరెంటు బిల్లులు, పిల్లల పాఠశాల ఫీజులు తదితర విషయాలు అప్పులు చేసుకొని చెల్లించి మరి వడ్డీలు కట్టలేని స్థితి ఏర్పడుతుందన్నారు సకాలంలో వేతనాలు చెల్లిస్తే ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడానికి ఆస్కారం ఉందన్నారు. బట్టలు, చెప్పులు, సబ్బులు, బ్లౌజులు, తదితర సేఫ్టీ పరికరాలు సకాలంలో ఇవ్వటం లేదని విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు నాలుగు నెలలు పిఎఫ్ పెండింగ్ పెట్టడం అనేది నిర్లక్ష్యపు ధోరణినీ తెలియజేస్తుందన్నారు. వెంటనే పిఎఫ్ పెండింగ్ డబ్బును చెల్లించి రెగ్యులర్ చేయాలని కోరారు. తెలంగాణ ప్రగశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జి కృష్ణయ్య బండారి బాలు రామలింగం గిరి జాకీర్ టీ మూర్తి బాలకృష్ణ బాబు బండారి రవి నరేందర్ బండారి మల్లేష్ బాలమ్మ పద్మమ్మ వెంకటేష్ ఆకాష్ రాయికోడ్ అంజి ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## భవిత పాఠశాల విద్యార్థుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు

### పుట్టినరోజు విద్యార్థులతో భోజనం చేసి సరదాగా గడిపిన కావ్య శ్రీ

### పుట్టినరోజు సందర్భంగా పుస్తకాలు పెన్నులు అందజేత



హుస్నాబాద్ ప్రతినిధి (వాయిస్ టుడే ప్రతినిధి) మార్చి 3 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఒక యువ విద్యార్థి కావ్య శ్రీ తన పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా ఆర్భాటంగా నిర్వహించుకోకుండా తాను తన తల్లి చెప్పిన మార్గంలోనే క్రమశిక్షణకు మారుపేరుగా చిన్న పిల్లల మధ్యలోనే పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని నిర్ణయించుకొని పట్టణంలోని భవిత పాఠశాలలో విద్యార్థుల మధ్య పుట్టినరోజు వేడుకలను చేసుకున్నారు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వారికి తినిపించి ఆనందోత్సవాల మధ్య వేడుకలు నిర్వహించుకున్నారు అంతేకాకుండా పుట్టినరోజు అంటే మనం మన ఇంటి సభ్యులు అని మాత్రమే కాకుండా సమాజం కూడా మన కుటుంబం లాంటిదేనని అలాంటి కుటుంబ సభ్యుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం చాలా గర్వంగా ఉందని కావ్య శ్రీ తెలిపారు అంతేకాకుండా వారికి భోజనం తయారుచేసి తన చేతులతో వడ్డించి వారితో భోజనం చేశారు వారికి అవసరమైన పుస్తకాలు పెన్నులను అందజేశారు వారి ఆలనా పాలనా చూస్తున్న ఉపాధ్యాయురాలని సన్మానించి గౌరవించారు శరీర అవయవాలన్నీ సక్రమంగా ఉన్న పిల్లలను చూసుకోవడమే కష్టంగా ఉన్న రోజుల్లో భవిత పాఠశాలలో చదివే పిల్లలకు నిరంతరం తల్లి గురువై అన్ని సేవలు చేస్తున్న ఉపాధ్యాయురాలి సేవలను కొనియాడారు అంతేకాకుండా సిబ్బందికి చీరలను పంపిణీ చేశారు పుట్టినరోజులు వేడుక జరుపుకుంటున్న కావ్య శ్రీ మాట్లాడుతూ ఈరోజు ఈ విద్యార్థుల మధ్య జరుపుకుంటున్న పుట్టినరోజు జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందని వీరితో జన్మదినం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు అంతే కాకుండా భవిష్యత్తులో కూడా తన పుట్టినరోజు వేడుకలను ఏదో ఒక ఆశ్రమంలో అనాధ పిల్లల మధ్య జరుపుకొని నాకు వీలైనంత వారికి సహాయం చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న వారి తల్లి మాట్లాడుతూ తన కూతురి కోరిక మేరకు పుట్టినరోజు వేడుకలను భవిత పాఠశాలలో నిర్వహించామని అందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు పిల్లలకు ఏ అవసరం వచ్చినా ముందుండి సేవలందిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ మనీలా ఉపాధ్యాయురాలు కొమ్ముల సద్గుణ అడ్వకేట్ సావుల రాజమౌళి కొత్త పూర్ణచందర్ లావణ్య వెన్నెల తేజశ్రీ పాల్గొన్నారు.



## అనాధ అక్క చెల్లెలకు అండగా జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి మార్చి 02 (వాయిస్ టుడే): నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం నగర్ కు చెందిన అనాధ గౌతమి పూజ తల్లిదండ్రులు చనిపోయిన అర్బన్ సర్టిఫికెట్ ఇవ్వలేదని పెద్దనాన్న తమ భూమి లాక్కున్నడని లోకేశ్వరం మండల్ నగర్ కు చెందిన అనాథ గౌతమీ పూజ సోమవారం కలెక్టర్ ఫిర్యాదు చేశారు. దీనిపై చలించిన కలెక్టర్ వెంటనే స్థానిక ఎమ్మార్వో కు ఫోన్ చేశారు. దిక్కులేని పిల్లలను కోర్టు చుట్టూ తింపదని మందలించారు. వారికి వెంటనే సర్టిఫికెట్ ఇచ్చి అండగా నిలబడి న్యాయం చేయాలని ఆదేశించారు.

## సహజమైన రంగులతోనే మేలు

### - బలవంతంగా రంగులు పోయొద్దు.. మద్యం తాగి వాహనాలు నడపొద్దు

### - జిల్లా ప్రజలకు ఎస్పీ పరితోష్ పంకజ్



వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ప్రతినిధి. హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులతో ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ జిల్లా ప్రజలకు సూచించారు. పండుగ సందర్భంగా ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ఇతర వ్యక్తులపై బలవంతంగా రంగులు లేదా రంగు నీళ్లు చల్లడం వంటి చర్యలకు పాల్పడకూడదని స్పష్టం చేశారు. బైకులు, కార్లపై గుంపులుగా తిరుగుతూ పెద్ద శబ్దాలు చేస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని, అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత వాహనాలు నడిపేటప్పుడు అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 87126 56739 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. హోలీ అనంతరం చెరువులు, లోతట్టు ప్రాంతాలు, ప్రాజెక్టుల్లో స్నానాలు చేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు. రంగుల హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నింపాలని ఆకాంక్షిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి జిల్లా పోలీసు శాఖ తరఫున హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## దివ్యాంగుల అభివృద్ధి సంక్షేమం కోసం రెగ్యులర్ డి డబ్ల్యూ ఓ ను నియమించాలి




నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) మార్చి 02 : గత కొన్ని సంవత్సరాలుగా నిర్మల్ జిల్లాలో రెగ్యులర్ డి డబ్ల్యూ ఓ అధికారి లేకపోవడంతో జిల్లా దివ్యాంగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ సోమవారం నిర్మల్ జిల్లాలోని సోషల్ మీడియా కార్యాలయంలో తమ ఆవేదన వెల్లుబుచ్చుకున్నారు. కొత్త జిల్లాలతో అధికారులు ప్రజలకు దగ్గరవుతారు అని అనుకున్నమని, నిర్మల్ జిల్లాకు మాత్రం దివ్యాంగుల సంక్షేమాన్ని చూసే రెగ్యులర్ అధికారి లేకపోవడం చాలా ఇబ్బంది పడుతున్నామన్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి రెగ్యులర్ డి డబ్ల్యూ ఓ అధికారిని నియమించాలని దివ్యాంగులు పేర్కొన్నారు. ఇందులో నిర్మల్ జిల్లా దివ్యాంగుల ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ పాల్గొన్నారు.



## అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా నిరసన

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)మార్చి 02 : నిర్మల్ జిల్లా కేంద్రం లోని జామ మస్జిద్ లో సోమవారం మధ్యాహ్నం నమాజ్ అనంతరం అమెరికా మరియు ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్ దేశం పైన జరిపిన దాడులకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. ఈ దాడి లో ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా ఖామినీయి మృతి పట్ల తీవ్ర సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా అమెరికా మరియు ఇజ్రాయెల్ దేశాలు ప్రపంచ శాంతి కి భంగం కలిగిస్తూ ఇస్లామిక్ దేశాల పైన నిరంతరం దాడులు చేయడాన్ని ముక్త కంఠం తో ఖండించారు. అమెరికా మరియు ఇజ్రాయెల్ దేశాలు ఇతర దేశాల పైన తమ పెత్తనం చూపడాన్ని మరియు ఇతర దేశాల సార్వభౌమాత్వాన్ని హరించడాన్ని ఖండించారు. ఐక్య రాజ్య సమితి వెంటనే అమెరికా మరియు ఇజ్రాయెల్ దేశాల పైన చర్యలు తీసుకొని ప్రపంచ శాంతి ని నెలకొల్పాలని తెలిపారు.



## శ్రీ సత్యానంద సరస్వతి స్వామీజీ శతజయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

### ఆధ్యాత్మికత అభివృద్ధి సమాజానికి మార్గదర్శకం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)మార్చి 02: లోకేశ్వరం మండలంలోని బ్రహ్మేశ్వర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ శ్రీ సత్యానంద సరస్వతి స్వామీజీ గారి 100వ శతజయంతి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పవార్ రామారావు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామీజీకి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బాగాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులతో కలిసి పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధి, ఆధ్యాత్మిక విలువల పరిరక్షణే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కామదహన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మార్చి-02 (వాయిస్ టుడే) : హోలీ పండుగను పురస్కరించుకొని సోమవారం రాత్రి సుల్తానాబాద్ పట్టణంలోని పాత జెండా చౌరస్తా వద్ద కామ దహనంను మున్సిపాలిటీ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ ప్రారంభించారు, ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ హోలీ వేడుకలు అందరూ సంబరంగా జరుపుకోవాలని, ఆ ముక్కోటి దేవుళ్ళ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకోవడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమం లో చైర్మన్ కృష్ణ వెంట స్వర్ణకారుల సంఘం రాష్ట్ర ప్రతినిధి కందుకూరి ప్రకాష్ రావు పెద్దన్న , వికాస తరంగిణి అధ్యక్షులు సాదుల సుగుణాకర్ , పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, గుడి మిట్టపల్లి ఆలయ అర్చకులు పోలాస అశోక్, నాయకులు కుమార్ కిషోర్ ,కొమురవెల్లి అంజన్న, ఆకుల కృష్ణ , గడ్డం శ్రీనివాస్, అనుమల బుచ్చన్న , కొల్లూరి సంపత్, నగునూరి వెంకటేష్ చికెన్ సెంటర్ వెంకటేష్ , నగునూరి శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం 3 మార్చి 2026

# బుద్ధవనాన్ని అంతర్జాతీయ విశ్వశాంతి కేంద్రంగా తీర్చిదిద్దుతాం: మంత్రి జూపల్లి కృష్ణారావు

## బుద్ధవనంలో దమ్మ యాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి



నాగార్జున సాగర్, మార్చి 2 (వాయిస్ టుడే): ప్రపంచవ్యాప్త ఆధ్యాత్మిక అన్వేషకులకు తెలంగాణను ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు స్పష్టం చేశారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో నిర్వహించిన '3వ బుద్ధ ధమ్మ యాత్ర' ముగింపు వేడుకలకు మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కల్బుర్గిలోని సిద్ధార్థ బుద్ధ విహార్ నుంచి ప్రారంభమైన ఈ ధమ్మ యాత్ర, శాంతి సందేశాన్ని చాటుతూ పవిత్ర నాగార్జునసాగర్ తీరానికి చేరుకోవడం సంతోషదాయకమని చెప్పారు ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ నేల మన నాగరికతకు గర్వకారణమని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి బుద్ధుని బోధనలే పునాది అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం బౌద్ధ వారసత్వ సంపదకు కొత్త జీవం పోస్తోందని వివరించారు. రాష్ట్రంలోని బౌద్ధ క్షేత్రాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతోందని మంత్రి వెల్లడించారు. ఫణిగిరి, నేలకొండపల్లి, ధూళికట్ట వంటి చారిత్రక బౌద్ధ క్షేత్రాలను బుద్ధవనంతో అనుసంధానిస్తూ ప్రపంచ స్థాయి యాత్రా



అనుభవాన్ని కల్పించేలా పర్యాటక సర్క్యూట్‌ను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. అలాగే ఆధునిక సాంకేతికత ద్వారా బుద్ధుని బోధనలను యువతకు చేరువ చేసేందుకు ఇక్కడ ఒక 'డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్'ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో అంతర్జాతీయ బౌద్ధ సమాజాన్ని ఆహ్వానించి, ఇక్కడ ఆరామాలు, ధ్యాన కేంద్రాలను నిర్మించడం ద్వారా బుద్ధవనాన్ని ఒక 'విశ్వశాంతి కేంద్రం' (Vishwa Shanti Kendra) గా తీర్చిదిద్దుతామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అనిశ్చితితో నిండిన ప్రస్తుత ప్రపంచానికి బుద్ధవనం ఒక దారిచూపే దీపంలా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, బుద్ధవనం ప్రాజెక్ట్ మెంటర్ ఆంజనేయ రెడ్డి, ప్రాజెక్ట్ సంఘ డైరెక్టర్ సాంగ్సాక్ కోవిడో, సాంస్కృతిక రాయబారి గగన్ మాలిక్, కలెక్టర్ చంద్రశేఖర్, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, థాయిలాండ్, భారత్ నుంచి వచ్చిన బౌద్ధ భిక్షువులు, ప్రజాప్రతినిధులు , పెద్ద సంఖ్యలో బౌద్ధ ఉపాసకులు పాల్గొన్నారు.



## టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

ఝరాసంగం. మార్చ్ 02 (వాయిస్ టుడే): రాయికోడ్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హస్నాబాద్, పాఠశాలలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు వార్షిక పబ్లిక్ పరీక్షల దృష్ట్యా రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్.పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత్తయ్యసార్ చేతులమీదుగా విద్యార్థుల కు పరీక్షప్యాడ్ లను అందజేశారు ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు పవన్ కుమార్, తరసింగ్,ప్రసన్న, కవితకుమారి, ప్రశాంత్, రమేష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా బి శ్రీనివాస్. మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షలు జీవితంలో ఒక ముఖ్యమైన దశ అని, ధైర్యంగా. ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు కూడా ఆనందం వ్యక్తం చేస్తూ, మంచి మార్కులు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకువస్తామని తెలిపారు.



## బేగంపేట్‌లో ప్రభుత్వ స్థలం కబ్జా

### - వాటర్ ట్యాంక్ భూమిని రక్షించాలంటూ జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్ ఫిర్యాదు

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : కంది మండలం బేగంపేట్ గ్రామంలో ప్రభుత్వ స్థలంపై అక్రమ కబ్జా జరుగుతోందంటూ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంగారి ఉమాసాయిగౌడ్ జిల్లా కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఫోర్జరీ డాక్యుమెంట్లతో కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆమె ఆరోపించారు. సర్పంచ్ వివరాల ప్రకారం బేగంపేట్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు ఉపయోగపడే వాటర్ ట్యాంక్ ప్రభుత్వ స్థలంలో ఉంది. ట్యాంక్ పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని గ్రామస్తులు ఈదులకంటి పుష్పమ్మ భర్త శ్రీనివాస్ గౌడ్, ఆయన తండ్రి పెంటా గౌడ్ ఫోర్జరీ సంతకాలతో డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేశారని తెలిపారు. ఈ విషయంపై గతంలోనే గ్రామ సెక్రటరీకి ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ గుర్తు చేశారు. 2022లో గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా స్థలం వాటర్ ట్యాంక్‌కు చెందిన ప్రభుత్వ భూమి అని స్పష్టంగా నిర్ణయించామని తెలిపారు. అనంతరం 2023లో జిల్లా కలెక్టర్‌కు, 2025లో మాజీ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు పలు మార్లు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో అక్రమ నిర్మాణం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆస్తి ప్రమాదంలో పడిందని, తక్షణమే స్పందించి ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ జిల్లా యంత్రాంగాన్ని కోరారు. అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులు కూడా ఈ అంశంపై అధికారుల తక్షణ జోక్యం అవసరమని కోరుతూ, ప్రజలకు ఉపయోగపడే వాటర్ ట్యాంక్ భూమిని రక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.



## ముందస్తు మహిళా దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం

### ఎంఈఓ మనీలాను సన్మానించిన మహిళలు

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 3 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంఈఓ మనీలాను మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎంఈఓ కు ముందస్తుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మహిళలు వెన్నెల లావణ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఒకనాటి సమాజంలో మహిళ వంటింటికే పరిమితమైందని కానీ ఈనాటి సమాజంలో మహిళ అని రంగాల్లో ముందుకు దూసుకెళ్తుందని మహిళలు ఏ రంగంలోనైనా ధైర్యంగా ముందుకెళ్లాలని ప్రతి విషయాన్ని స్వయంగా ఎదుర్కోవాలని అప్పుడే ఆతిశక్తిగా పరాశక్తిగా మహిళ దర్శనమిస్తుందని తెలియజేశారు అంతేకాకుండా ఈరోజున మహిళలు గగనతనంలోకి కూడా ప్రయాణం చేస్తున్నారని సమాజంలో జరుగుతున్న అన్యాయాలను కూడా ఎదిరించే దిశగా తమ పోరాటం సాగిస్తున్నారని అనాగరిక సమాజం చిన్నచూపు చూసిన స్థితి నుంచి మహిళ అన్ని రంగాల్లో ప్రగతి సాధించగలదు అనే స్థాయికి మహిళ చేరుతుందని తెలియజేశారు మహిళలు ఏ సమయంలోనూ అధైర్య పడవద్దు అని ధైర్యంతో అన్ని రంగాల్లో ముందుకు నడిచి ప్రతి రంగంలోనూ మహిళల సత్తా చాటాలని తెలియజేశారు ఈ సందర్భంగా ఎంఈఓ బండారి మనీలా మాట్లాడుతూ మహిళ ఇంకొక మహిళను సన్మానించుకోవడం చాలా గర్వంగా ఉందని ఇదే స్ఫూర్తి అందరు మహిళల్లో ఉండాలని మహిళలు అన్ని రంగాల్లో ముందుండి తమ పిల్లల్ని కూడా ప్రతి రంగంలో విజయం సాధించే దిశగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు ప్రతి మహిళకు విద్య అవసరమని మహిళలంతా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ముందస్తుగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భవిత పాఠశాల ఉపాధ్యాయురాలు సద్గుణ లావణ్య వెన్నెల తేజశ్రీ పాల్గొన్నారు.



## బాల్య వివాహ నిర్మూలన ప్రచార రథం ప్రారంభం

నిర్మల్ జిల్లా ప్రతినిధి మార్చి 02 (వాయిస్ టుడే): నిర్మల్ జిల్లా లో బాల్య వివాహల ఉన్న కోసం చేపట్టిన 100 రోజుల ప్రత్యేక ప్రచార రతాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు ,బాల్య వివాహ రహిత భారత్'సాధన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల ఎదురయ్యే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ రథం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మార్చి-02 వాయిస్ టుడే : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద,సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు ఎనభై తొమ్మిదవ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల్ల శ్రీపాదరావు అని, న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచి స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కృష్ణ, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కూర మల్లారెడ్డి, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, చిలుక సతీష్, భూషణవ్ సురేష్ గౌడ్, పన్నాల రాములు, అమిరి శెట్టి రాజలింగం అమిరి శెట్టి తిరుపతి, కల్లేపల్లి జానీ, సాయిరి మహేందర్, రఫీక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'రైతు భరోసా' వస్తుందా లేదా.? రైతుల ఆందోళన...!

సూర్యాపేట, మార్చి 2(వాయిస్ టుడే ప్రతినిధి). రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం 'రైతు భరోసా' పథకాన్ని అమలు చేస్తోంది. అయితే ఈ యాసంగి సీజన్ ప్రారంభమైనప్పటికీ ఇందుకు సంబంధించిన పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేయలేదు. కాగా మున్సిపల్ ఎన్నికలు ముగిసి వెంటనే రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇటీవల సీఎం రేవంత్ ప్రకటించారు. ఎన్నికలు పుర్తయ్యాక కూడా ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన లేకపోవడంతో.. ఇప్పట్లో రైతు భరోసా జమ అవుతుందా లేదా అని రైతులలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



## ఘనంగా సాదుల నగర్ సర్పంచ్ కర్రే లక్ష్మి కృష్ణ 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు

వాయిస్ టుడే నర్సాపూర్ : హత్నూర మండల పరిధిలోని సాదుల్ నగర్ సర్పంచ్ లక్ష్మి కృష్ణ గారి 25వ వివా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు వేడుకల్లో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వారిని ఆశీర్వదించారు ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆయన వారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు హత్నూర మండల్ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు



## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

వాయిస్ టుడే ఝరాసంగం. మార్చ్ 02 పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాయికోడ్. మండల కేంద్రమైన. సింగిత. గ్రామము లో మస్జిద్-ఈ-ఆలంగీరీ వద్ద ఇఫ్తార్ విందు అత్యంత వైభవంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు. మసీదులో సామూహిక ప్రార్థనల అనంతరం అందరూ కలిసి ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్ మాట్లాడుతూ.. "రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక. ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ వేళ, అందరూ ఐక్యంగా ఈ విందులో పాల్గొనడం సంతోషంగా ఉంది. మన సింగిత గ్రామం గంగా-జమునా తెహజీబ్‌కు (మత సామరస్యానికి) నిదర్శనంగా నిలుస్తోంది. ముస్లిం సోదరులపై అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ.. పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే సోదరుల కోసం ప్రతి ఏటా ఈ సేవను ఇలాగే కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మైనార్టీ నాయకులు రఫీక్, వీరభద్రేశ్వర దేవాలయ డైరెక్టర్ వీరేశం, రాజు, ఇతర మైనార్టీ ముఖ్య నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## కక్కర్వాడ గ్రామంలో ఉపాధి హామీ నర్సరీ పరిశీలించిన ఝరాసంగం ఎంపీడీఓ. పి. మంజుల

ఝరాసంగం మార్చ్ 02(వాయిస్ టుడే) : ఝరాసంగం మండల కేంద్రమైన కక్కర్వాడ గ్రామంలోని ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్‌జీఎస్)లో జరుగుతున్న నర్సరీ పనులను ఝరాసంగం.ఎంపీడీఓ.పి. మంజుల స్వయంగా సందర్శించి పరిశీలించారు. ప్రస్తుత ఎండలు ఉన్నందున షేడ్ నెట్ వేయాలని సూచించారు. నర్సరీలోని మొక్కలు వాడిపోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కక్కర్వాడ ఫీల్డ్ అసిస్టెంట్ శశికాంత్, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.



Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**